# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 250 (కాంప్లిమెంటరీ కాపీ) 27-5 - 2024 పేజీలు : 12

Digital Edition


# కార్పొరేషన్ చైర్మన్ జాబితా పై
# కాంగ్రెస్ కసరత్తు

## ఈసారి 17 మందికి ఛాన్స్!

- ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రెండో జాబితా విడుదల
- రాష్ట్రంలో ఇప్పటికే 37 కార్పొరేషన్లకు చైర్మన్లను ప్రకటించిన సీఎం
- మొదటి జాబితా, రెండు జాబితాలో కలిపి మొత్తం 54
- రాష్ట్ర కార్పొరేషన్ పదవుల్లో సీఎం రేవంత్ రెడ్డి అదృష్ట సంఖ్య 9 కలిసి వచ్చేలా ప్లాన్
- చైర్మన్లుగా నియమితులైన వారంతా ఒకేసారి బాధ్యతలు తీసుకోనున్నట్టు సమాచారం
- అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కని వారికి ఛాన్స్?
- త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం



తెలంగాణ ప్రభుత్వం మరో 17 కార్పొరేషన్ల చైర్మన్ల నియామకానికి కసరత్తు చేస్తుంది. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రెండో జాబితాను విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 37 కార్పొరేషన్లకు చైర్మన్లను ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి... ఎన్నికల కోడ్ ముగియగానే మరో 17 కార్పొరేషన్ల చైర్మన్లను ప్రకటించేందుకు కసరత్తు చేస్తున్నారు. మొదటి జాబితా, రెండు జాబితాలో కలిపి మొత్తం 54 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. రాష్ట్ర కార్పొరేషన్ పదవుల్లో సీఎం రేవంత్ రెడ్డి అదృష్ట సంఖ్య 9 కలిసి వచ్చేలా ప్లాన్ చేస్తున్నారట. చైర్మన్లుగా నియమితులైన వారంతా ఒకేసారి బాధ్యతలు తీసుకోనున్నట్టు సమాచారం. వచ్చే నెల మొదటి వారంలో వీరందరికీ అధికారికంగా జీవోలు అందనున్నాయి. ఈ మేరకు రెండో జాబితాలో చైర్మన్లుగా చేర్చబోయే పేర్లపై పీసీసీ చీఫ్ కసరత్తు చేస్తునట్టు తెలిసింది. కుల సమీకరణాలు, సీనియారిటీ, పార్టీలో కష్టపడిన నేతలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

**మరో 17 కార్పొరేషన్ల చైర్మన్ల నియామకానికి కసరత్తు**

ఇప్పటికే ప్రకటించిన మొదటి జాబితాలో..... గాంధీ భవన్ కేంద్రంగా పని చేసిన వివిధ పార్టీ విభాగాల చైర్మన్లను ప్రభుత్వ రంగ కార్పొరేషన్ల చైర్మన్లుగా నియమించారు. కొందరు జిల్లా స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన కీలక నేతలకు కూడా మొదటి జాబితాలో అవకాశం లభించింది. ఇప్పుడు కూడా ఇదే విధానాన్ని అవలంభిస్తూ క్యాస్ట్ ఈక్వేషన్స్ కూడా పరిగణనలోకి తీసుకొని అవకాశం కల్పించనున్నట్లు గాంధీ భవన్

మిగితాది 2లో...



2లో..

## పౌర సరఫరా శాఖలో
# భారీ స్కాం..

బీజేపీ పాత్ర కూడా ఉందని అనుమానాలు వస్తున్నాయి : కేటీఆర్

- ఈ కుంభకోణంలో సీఎం రేవంత్ రెడ్డి పాత్ర కూడా ఉండే అవకాశం
- హైదరాబాద్ నుంచి ఢిల్లీ పెద్దల దాకా అనేక మంది హస్తం
- తెలంగాణలో కుంభకోణాల కుంభమేళా జరుగుతోంది

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం

పౌర సరఫరాల శాఖలో జరిగిన భారీ కుంభకోణంలో సీఎం రేవంత్ రెడ్డి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ స్కాంలో హైదరాబాద్ నుంచి ఢిల్లీ పెద్దల దాకా అనేక మంది హస్తం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ మొత్తం స్కాంలో బీజేపీ పాత్ర కూడా అనుమానాస్పదంగా ఉందన్నారు. బీజేపీ పార్టీ శాసనసభా పక్ష నేతనే స్వయంగా అవినీతి జరిగిందని చెబుతున్నా.. కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై కూడా తమకు అనుమానం వస్తుందని చెప్పారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ తరపున పలు డిమాండ్లు చేశారు.

ఇవే ఆ డిమాండ్లు..

## ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల దగ్గర
# సమస్యలను పరిష్కరించాలి




2లో..

- సన్న వడ్లతో పాటు దొడ్డు వడ్లు కూడా కొనాలి భోనాస్ రూ.,500 కల్పించాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం డిమామాండ్

# బీఆర్ఎస్ పై చర్యలు తీసుకోవాలి

- బీజేపీ నాయకులు: రఘునందన్ రావు



**మనోహరాబాద్ I:-**

ఎన్నికలలో అవకతవకలతో డబ్బులు పంచి గెలవాలని బిఆర్ఎస్ పార్టీ గుర్తింపు రద్దు చేయాలని దానిపై చర్యలు తీసుకోవాలని మీడియా ముఖంగా తెలిపారు.ఎన్నికలలో అవకతవకలతో డబ్బులు పంచి

మిగితాది 2లో...



2లో..

## గుట్కా తయారీ..
# అమ్మకం నిషేధం

ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**ఆలోచిం**




## పట్టభద్రుల ఉప ఎన్నికకు
# సర్వం సిద్ధం..

- ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు పోలింగ్
- 4 మండలాల్లో 4659 మంది పట్టభద్ర ఓటర్లు
- పోలింగ్ కేంద్రాలకు సామాగ్రితో తరలివెళ్లిన ఎన్నికల సిబ్బంది
- పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి

2లో..



## ఈదురు గాలులకు
# కూలిన కోళ్ళఫారం



- ఇద్దరి మృతి , మరో నలుగురికి తీవ్రగాయాలు

**ములుగు :**

ఈదురు గాలులకు కోళ్ళఫారం కూలి ఇద్దరు మృతిచెందగా మరో నలుగురు తీవ్రగాయాల పాలైన ఘటన మండల పరిధిలోని

మిగితాది 2లో...

## కార్పొరేషన్ చైర్మన్ జాబితా పై
# కాంగ్రెస్ కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

వర్గాలు తెలిపాయి. ఈసారి ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల నేతలకు ఎక్కువగా ప్రధాన్యత ఇవ్వనున్నట్టు తెలుస్తుంది. ఇక మొదటి జాబితిలో అవకాశం దక్కని పార్టీ అనుబంధ సంఘాలకు, సెకండ్ లిస్ట్ లో ప్రాతినిధ్యం కల్పించనున్నారు. కాగా కార్పొరేషన్లలో అత్యధికంగా యువ నాయకులకే ఇవ్వాలని సీఎం రేవంత్ భావిస్తున్నారట.

**అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కని వారికి ఛాన్స్?**

నామినేటేడ్ పదవుల్లో ఈసారి పార్టీ జిల్లా అధ్యక్షులకు సైతం అవకాశం ఉంటుందనే చర్చ గత కొద్ది రోజులుగా గాంధీ భవన్ లో జోరుగా సాగుతుంది. రాష్ట్రంలోని పలు జిల్లా అధ్యక్షులు కార్పొరేషన్ పదవులు ఆశిస్తున్నారని, వాళ్లల్లో పార్టీ కోసం కష్టపడిన నేతలకు రెండో జాబితాలో అవకాశం ఉండొచ్చు అని చర్చ జరుగుతుంది. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగపడిన పలువురు నేతలకు కూడా కార్పొరేషన్ పదవులు కట్టబెట్టే ఆలోచనలో సీఎం ఉన్నారట. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కించుకొని ఓడిపోయిన నేతలకు మాత్రం కార్పొరేషన్ పదవులు మాత్రం ఇవ్వలేం అని సీఎం తేల్చి చెప్పారట. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన పలువురు నేతలు తమకు చైర్మన్ పదవులు ఇవ్వాలని సీఎం రేవంత్ ను కోరగా....పార్టీ విధివిధానాలను బ్రేక్ చేసే పరిస్థితి లేదని సీఎం స్పష్టం చేశారట.

రానున్న ఎన్నికలను కూడా దృష్టిలో పెట్టుకొని

త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. పదేళ్ల తర్వాత పవర్ లోకి వచ్చిన కాంగ్రెస్...మెజారిటీ సర్పంచ్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీలను గెలవడమే లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో అన్ని జిల్లాలకు నామినేటేడ్ పదవుల్లో సముచిత స్థానాలు కల్పించేందుకు పార్టీ ప్రయత్నిస్తుంది. గత రెండు రోజుల నుంచి మంత్రులు, డీసీసీలు ఆయా జిల్లాల కీలక నేతల వివరాలను గాంధీ భవన్ కు పంపిస్తున్నారు. పార్టీ కోసం మొదటి నుంచి శ్రమించిన నేతలకు, క్యాస్ట్ ఈక్వేషన్స్ ను టీపీసీసీ స్టేట్ కమిటీకి పంపించారు. 17 కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం అన్ని జిల్లాల నుంచి దాదాపు వందకు పైగా పేర్లు సీఎం దృష్టికి వచ్చినట్టు తెలుస్తోంది. కాగా ఎన్నికల కోడ్ ముగియగానే చైర్మన్ల రెండో జాబితా ఖరారు కానుంది.

## ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల దగ్గర
# సమస్యలను పరిష్కరించాలి

**మెదక్ ప్రత్యేక ప్రతినిధి:**

వడ్లు కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవనం లో సీపీఎం పార్టీ జిల్లా నాయకత్వ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం చేశారు.మూడు రోజుల పాటు ఈ రాజకీయ శిక్షణ తరగతులు కొనసాగుతాయని ఆయన తెలియజేశారు.ఈతరగతులు ప్రారంభం చేస్తూ జిల్లాలో వరి కోత లు ముగించి కుప్పలు ఇంకా కొనుగోలు కేంద్రాల వద్ద చాలా ఉన్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల దగ్గర సన్న వడ్లు కు మాత్రమే 500/లు భోనస్ కల్పిస్తుంది గానీ దొడ్డు వడ్లు కు రూ.,.500 /కల్పించక పోవడం అన్యాయమన్నారు.దొడ్డు వడ్ల కు కూడా రూ.,, 500 / భోనా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వరి కోతలు ప్రారంభమై 2 నెలలు గడుస్తున్నా,వరి కోతలు ముగిసిన ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల దగ్గర ఉన్న వడ్లు అన్నింటినీ కొనడం లో,రైతులకు న్యాయం చేయడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వర్షా కాలం ప్రారంభం అవుతున్నది. రైతులు ధాన్యాన్ని వర్షం నుండి కపడుకొలేక ధాన్యం తడిసి రైతు నష్టపోతున్నాడని అవేదన వ్యక్తం చేశారు.వెంటనే కొనుగోలు కేంద్రాల దగ్గర ఉన్న ధాన్యాన్ని కొనాలని ఆయన కోరారు. వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు.ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన నిర్లక్ష్యాన్ని వదిలి వెంటనే చర్యలు చేపట్టిన ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే. నర్సమ్మ, కే.మల్లేశం,బస్వరజ్,కమిటీ సభ్యులు సంతోష్, బాగయ్య,పార్టీ నాయకులు నర్సింలు,పుష్ప, శౌకత్,అభి తదితరులు పాల్గొన్నారు.

## గుట్కా తయారీ..
# అమ్మకం నిషేధం



ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించిన తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఇక నుంచి గుట్కా తయారీ, అమ్మకాలపై నిషేదం విధించింది. వాటిపై బ్యాన్ విధిస్తున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

తెలంగాణలో మత్తు పదార్థాల వినియోగంపై రేవంత్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది.డ్రగ్ ఫ్రీ స్టేట్ గా రాష్ట్రాన్ని మార్చాలని సీఎం అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ కేసుల్లో సెలెబ్రిటీలున్నా.. ఎంత పెద్దవారున్నా ఉపేక్షించొద్దని క్లియర్ గా చెప్పేశారు. అవసరమైతే డ్రగ్ కంట్రోల్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని.. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నారు.

ఇదిలా ఉండగానే ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో గుట్కా తయారీ, అమ్మకంను నిషేదం విధిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం ప్రకారం ప్రజారోగ్యం దృష్ట్యా గుట్కా తయారీ అమ్మకాలను నిషేధిస్తున్నట్లు వెల్లడించారు. పొగాకు, నికోటిన్, పౌచ్లు, ప్యాకేజీ కంటెయినర్లు మొదలైన వాటిలో ప్యాక్ చేసిన గుట్కా/పాన్ మసాలా తయారీ, నిల్వ, పంపిణీ, రవాణా, విక్రయాలను నిషేధించిబడినట్లు పేర్కొన్నారు. ఈ నిషేధం 24 మే 2024 నుండి తెలంగాణ రాష్ట్రం మొత్తం అమలులో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## నేటి నుండి నీలకంఠేశ్వర స్వామి
## కల్యాణోత్సవం ప్రారంభం



సిద్దిపేట నీలకంఠ సమాజం ఆధ్వర్యంలో నేటి నుండి మూడు రోజుల పాటు గౌరీ సహిత నీలకంఠేశ్వర స్వామి కల్యాణోత్సవ వేడుకలు ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు సుప్రభాత పూజ, గణపతి పూజ, వీరభద్రేశ్వర స్వామి ప్రస్తాయమం, రెండో రోజున రథ ప్రతిష్ఠ మహోత్సవం, చివరి రోజు ఉదయం గౌరీ సహిత నీలకంఠేశ్వర స్వామి కల్యాణోత్సవం, మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ, అనంతరం పది, ఇంటర్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, నగదు బహుమతి అందించబడునని, నీలకంటేశ్వర ఆలయ 33 వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించ తలపెట్టామని నీలకంఠ సమాజం అధ్యక్షుడు గుండ్ల యోగేశ్వర్, గౌరవ అధ్యక్షులు కడవేర్గు నర్సింలు, ప్రధాన కార్యదర్శి అకుబత్తిని సురేష్, కోశాధికారి కాల్వ శ్రీకాంత్, ప్రచార కార్యదర్శి కడవేర్గు రాజు, మరియు ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శిలు, పాలక వర్గం అన్నారు. సిద్దిపేట గౌరీ నీలకంఠేశ్వర ఆలయంలో నీలకంఠం సమాజం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. సోమవారం రోజున గణపతి పూజతో ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు బుధవారం రోజు జరిగే గౌరీ నీలకంఠేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవముతో ముగుస్తుందన్నారు. సోమవారం రోజున గణపతి పూజ, నవగ్రహ పూజ, నందీశ్వర పూజ, గౌరీ పూజ, అభిషేకం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే బుధవారం రోజున గౌరీ నీలకంఠేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. తదనంతరం ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని.. సాయంత్రం ఐదు గంటలకు రథోత్సవం ప్రారంభం అవుతుందన్నారు. సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. సాయంత్రం పట్టణ పుర వీధుల గుండా స్వామి వారి రథోత్సవం ప్రారంభమవుతుందని, ఈ కళ్యాణోత్సవ వేడుకలకి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## పౌర సరఫరా శాఖలో
# భారీ స్కాం..

(మొదటిపేజీ తరువాయి)

90 రోజుల టెండర్ గడువు ముగిసినా ధాన్యాన్ని లిఫ్ట్ చేయని ఏజెన్సీలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. వాటిని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి.

రైస్ మిల్లర్లు కొంటామని సుముఖత వ్యక్తం చేసినా అసలు టెండర్లు ఎందుకు పిలిచారు? దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలి.

మా ప్రభుత్వంలో టెండర్లు పిలిచినా.. తక్కువ ధర వస్తే రద్దు చేశాం.. క్వింటాలుకు రూ.2100కి కొనేందుకు రైస్ మిల్లర్లే సిద్ధంగా ఉన్నప్పుడు అంత కంటే తక్కువ వస్తే ఏం లాభమని ఆ టెండర్లను రద్దు చేశాం.. కానీ రూ.2100 కంటే తక్కువ ధర వచ్చినా ఎందుకు టెండర్ ఆమోదించారు. బ్లాక్ లిస్ట్ లో పెట్టిన సంస్థలను ప్రత్యేకంగా మినహాయింపు ఇచ్చారో చెప్పాలి. నిబంధనల ప్రకారం 90 రోజుల్లో లిఫ్టింగ్ జరగాలి. 20 శాతమే లిఫ్టింగ్ జరిగింది. ఇప్పుడు ఎక్స్‌టెన్షన్ ఇద్దామని చూస్తున్నారు. దానిపై ఎక్స్‌టెన్షన్ ఇవ్వకుండా.. టెండర్ ను రద్దు చేయాలి.

ఇప్పటివరకు ఏజెన్సీల బాధ్యత ధాన్యం సేకరణ మాత్రమే.. కానీ కాంట్రాక్ట్ దక్కించుకున్న సంస్థలు డబ్బుల వసూలులో ఉన్నారు. దీనికి ఎలా అనుమతి ఇచ్చారో సమాధానమివ్వాలి. అవసరమైతే ఎఫ్‌సీఐ కూడా దీనిపై ఈడీకి ఫిర్యాదు చేయాలి. మనీలాండరింగ్ జరిగింది కాబట్టి దీనిపై ఈడీ విచారణ జరపాలి. ధాన్యం లిఫ్ట్ చేయకుండా రూ.2236 చొప్పున చెల్లించాలని రైస్ మిల్లర్లను వేధిస్తున్న వ్యవహారం మనీ లాండరింగ్ కిందకు వస్తుంది. ఇది పెద్ద కుంభకోణం. ఎఫ్‌సీఐ దీనిపై సీబీఐ, ఈడీకి ఫిర్యాదు చేయాలి. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎఫ్‌సీఐ స్పందించాలి. లేకపోతే బీజేపీపై కూడా అనుమానాలు తలెత్తుతాయి.

మీకు చిత్తశుద్ధి ఉంటే, మీ మంత్రి కడిగిన ముత్యమైతే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం, భద్రాద్రి విద్యుత్ కొనుగోళ్ల మాదిరిగా.. పౌరసరఫరాల శాఖలోని రెండు టెండర్లపై కూడా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అన్నారు. ఎఫ్‌సీఐ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోయినా.. ఈవ్యవహారాన్ని వదిలిపెట్టమని తెలిపారు. ఆధారాలతో సహా న్యాయ స్థానాలను ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. ఏజెన్సీల ముందు పెడతామని తెలిపారు. తప్పకుండా ప్రజా క్షేత్రంలో వీళ్లను వదిలిపెట్టమని స్పష్టం చేశారు.

తెలంగాణలో కుంభకోణాల కుంభమేళా జరుగుతోంది : కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం

కాంగ్రెస్ వస్తే తెలంగాణలో కుంభకోణాల కుంభమేళా జరుగుతుందని ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచే చెబుతున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. గల్లీ మే లూటో.. ఢిల్లీ మే బాంటో.. అంటే గల్లీలో దోచుకో.. ఢిల్లీలో ఉండే కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చుకో అన్నట్లుగా ఉందన్నారు. ఇవాళ రైతన్నల ధాన్యం నుంచి విద్యార్థుల అన్నం వరకు అన్నింటి మీద కుంభకోణాలకు కాంగ్రెస్ పార్టీ తెరలేపిందని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధాన్యం కొనుగోలులో భారీ కుంభకోణం జరిగిందని సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్ సింగ్ 15 రోజుల కిందట మొట్ట మొదటిసారి నిర్దిష్ట ఆరోపణలు చేశారని కేటీఆర్ తెలిపారు. దీనిపై ప్రభుత్వం నుంచి ఏ రకమైన స్పందన కూడా రాలేదన్నారు. వారం కిందట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కూడా ఈ ఆరోపణలను ఆధారాలతో బయటపెట్టారని చెప్పారు. దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గానీ.. సీఎం రేవంత్ రెడ్డి గానీ.. ఈరోజు వరకు ఈ కుంభకోణంపై పెద్దవి విప్పడం లేదని మండిపడ్డారు. అందుకే బీఆర్ఎస్ పార్టీ తరఫున నిర్దిష్టమైన ఆధారాలతో బయటపెడుతున్నామని తెలిపారు.

బీఆర్ఎస్ అంటే స్కీమ్‌లు.. కాంగ్రెస్ అంటే స్కామ్‌లు అని కేటీఆర్ పునరుద్ఘాటించారు. నిజానికి కాంగ్రెస్ అంటేనే స్కాం..గ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ వస్తే తెలంగాణలో కుంభకోణాల కుంభమేళా జరుగుతుందని ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచే చెబుతున్నామని గుర్తు చేశారు. గల్లీ మే లూటో.. ఢిల్లీ మే బాంటో.. అంటే గల్లీలో దోచుకో.. ఢిల్లీలో ఉండే కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చుకో అన్నట్లుగా ఉందన్నారు. ఇవాళ రైతన్నల ధాన్యం నుంచి విద్యార్థుల అన్నం వరకు అన్నింటి మీద కుంభకోణాలకు కాంగ్రెస్ పార్టీ తెరలేపిందని అన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తికాక.. కొనుగోళ్ల కేంద్రాల వద్ద రైతులు కన్నీళ్లు పెట్టుకుంటే.. ప్రభుత్వం మాత్రం ధాన్యం కొనుగోళ్లపై దృష్టి పెట్టకుండా.. ధాన్యం కుంభకోణంపై దృష్టిపెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి పేషీ నుంచి పౌరసరఫరాల డిపార్ట్‌మెంట్ నుంచే ఈ కుంభకోణం జరిగిందని తమకు సమాచారం ఉందన్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టడం.. కొంతమంది కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం.. వాళ్లు వీళ్లు కలిసి సీక్రెట్‌గా దందా చేసి వెయ్యి కోట్లు కుంభకోణం చేశారని ఆరోపించారు.

రాష్ట్రంలో బీ ట్యాక్స్ అని.. ఆర్ ట్యాక్స్ అని.. ఆర్ఆర్ ట్యాక్స్ అని.. యూ ట్యాక్స్ అని ట్యాక్స్‌ల గురించి వింటున్నామని అన్నారు. ఈ స్కాంలో మాత్రం కేవలం తెలంగాణలోని కాంగ్రెస్ పెద్దలకే కాకుండా ఢిల్లీ పెద్దల దాకా కూడా హస్తం ఉందని తమకు సమాచారం ఉందన్నారు. 1.67 కోట్ల మంది మహిళలకు వంద రోజుల్లో నెలకు రూ.2500 ఇస్తామన్నారు.. రాష్ట్రంలో 46 లక్షల మంది వృద్ధులకు 4వేలు పింఛన్లు ఇస్తామన్నారు.. ఆ ఫైలు కదలడం లేదు.. రైతులకు రైతు భరోసా కింద రూ.15వేలు అన్నారు.. ఆ ఫైలు కదలడం లేదు. సంక్షేమ పథకాలపై మాట ఇచ్చిందో.. ప్రజల జేబులు నింపే పని చేతనైతలేదు గానీ..కాంగ్రెస్ పెద్దలు మాత్రం తమ జేబులు నింపుకోవడంలో బిజీ బిజీగా ఉన్నారని విమర్శించారు.

## బీఆర్ఎస్ పై
# చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)



గెలవాలని ప్రయత్నిస్తున్న బిఆర్ఎస్ పార్టీ గుర్తింపు ని ఎన్నికల సంఘం రద్దు చేయాలని మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు రాష్ట్ర ఎన్నికల అధికారి ని కోరారు..ఆదివారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని ప్రవేటు కార్యక్రమం లో పాల్గొనుటకు వచ్చిన అయన అనంతరం మీడియా తో మాట్లాడు తూ బిఆర్ఎస్ పార్టీ పై సంచలన ఆరోపణలు చేశారు. వరంగల్,ఖమ్మం,నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికలలో అడ్డదారిలో డబ్బులు పంచి గెలవాలని బిఆర్ఎస్ పార్టీ చూస్తుందని అందులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అధికారిక బ్యాంకు ఖాతా బరోడా బ్యాంకు నుండి శనివారం 30 కోట్ల రూపాయలను ఖమ్మం,వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇంచార్జి లుగా పనిచేస్తున్న ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ ల ఖాతాలలోకి కోటి రూపాయలు చొప్పున బదిలీ కావడం దేనికి సంకేతం అని ఈ విషయం లో రాష్ట్ర ఎన్నికల సంఘం కు మెయిల్ ద్వారా పిర్యాదు చేసినట్లు తెలిపారు.చర్యలు తీస్కొని పక్షంలో కేంద్రం ఎన్నికల సంఘం కు పిర్యాదు చేస్తామని అయన తెలిపారు.ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని ఇలాంటి నీచమైన చర్యలకు బిఆర్ఎస్ పార్టీ ఒడిగట్టిందని ఆరోపించారు. ఎన్నికలు ముగిసినా ఈ విషయం లో పోరాదుతానని వదిలే ప్రసక్తే లేదని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు జానకిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ప్రయత్నిస్తున్న బిఆర్ఎస్ పార్టీ గుర్తింపు ని ఎన్నికల సంఘం రద్దు చేయాలని మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు రాష్ట్ర ఎన్నికల అధికారి ని కోరారు..ఆదివారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని ప్రవేటు కార్యక్రమం లో పాల్గొనుటకు వచ్చిన అయన అనంతరం మీడియా తో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పై సంచలన ఆరోపణలు చేశారు. వరంగల్, ఖమ్మం,నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికలలో అడ్డదారిలో డబ్బులు పంచి గెలవాలని బిఆర్ఎస్ పార్టీ చూస్తుందని అందులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అధికారిక బ్యాంకు ఖాతా బరోడా బ్యాంకు నుండి శనివారం 30 కోట్ల రూపాయలను ఖమ్మం,వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇంచార్జి లుగా పనిచేస్తున్న ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ ల ఖాతాల లోకి కోటి రూపాయలు చొప్పున బదిలీ కావడం దేనికి సంకేతం అని ఈ విషయం లో రాష్ట్ర ఎన్నికల సంఘం కు మెయిల్ ద్వారా పిర్యాదు చేసినట్లు తెలిపారు. చర్యలు తీస్కొని పక్షంలో కేంద్రం ఎన్నికల సంఘం కు పిర్యాదు చేస్తామని అయన తెలిపారు.ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని ఇలాంటి నీచమైన చర్యలకు బిఆర్ఎస్ పార్టీ ఒడిగట్టిందని ఆరోపించారు.ఎన్నికలు ముగిసినా ఈ విషయం లో పోరాదుతానని వదిలే ప్రసక్తే లేదని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు జానకిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఉప ఎన్నికకు
# సర్వం సిద్ధం..



**ప్రతినిధి:**

నల్గొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్ కొరకు జిల్లాలోని కొమురవెల్లి, చేర్యాల, దూలిమిట్ట, మద్దూర్ మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ సామాగ్రిని తీసుకొని టీజీ ఆర్టీసీ బస్సులో పోలీస్ ఎస్కార్ట్ తో పోలింగ్ సిబ్బంది బయలుదేరి వెళ్ళారు. ఈ పోలింగ్ లో ప్రిసైండింగ్ అధికారులు 6 మంది, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు 6 మంది, ఇతర పోలింగ్ అధికారులు 6 మంది మరియు 12 మంది మైక్రో అబ్జర్వర్ను పాల్గొంటున్నారు. చేర్యాల మండల కేంద్రంలో రెండు పోలింగ్ బూత్ లు, కొమురవెల్లి దూరమెట్ట మద్దూర్ లలో ఒక్కొక్కటి చొప్పున పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈనెల 27 సోమవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభించి మధ్యాహ్నం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతోంది. ఈ 4 మండలాల్లో మొత్తం 4659 మంది పట్టభద్ర ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ సిబ్బందిని అధికారులు ఏర్పాటు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ అందించిన సందర్భంగా పోలింగ్ మెటీరియల్ స్వీకరిస్తున్న పోలింగ్ సిబ్బందితో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మీకు కేటాయించిన పూర్తి పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని రేపటి పోలింగ్ కోసం అన్ని సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు
# కూలిన కోళ్ళఫారం



(మొదటిపేజీ తరువాయి)







క్షీరసాగర్లో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై విజయ్కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ లోని చంద్రయనుట్టకు చెందిన భాగ్యమ్మ(40), మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఘనపురం గ్రామానికి చెందిన గౌరీశంకర్(30) తమ కుటుంబ సభ్యులతో కలిసి ములుగు మండలం క్షీరసాగర్ గ్రామానికి చెందిన తమ సమీప బంధువైన విభూతి శ్రీనివాస్ ఇంటికి వేరువేరుగా వెళ్ళారు. కాగా ఆదివారం సాయంత్రం బంధువులతో కలిసి పొలం వద్దకు వెళ్ళి తిరిగి వస్తుండగా వర్షంతో కూడిన ఈదురు గాలులు వీయడంతో రక్షణ కొరకు సమీపంలోని కోళ్ళ ఫారంలోకి వెళ్లారు. ఈదురు గాలులు బలంగా వీయడంతో కోళ్ళ ఫారం గోడలు కూలి అక్కడే ఉన్న భాగ్యమ్మ, గౌరీశంకర్తో పాటు వారి బంధువుల పై పడింది. ఈ ప్రమాదంలో భాగ్యమ్మ, గౌరీశంకర్లు ఘటన స్థలంలోనే మృతిచెందగా వారి బంధువులు, కుటుంబ సభ్యులు తీవ్రగాయాలపాలయ్యారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను చికిత్సనిమిత్తం దవాఖానకు తరలించామని, మృతులకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందనిఎస్సై తెలిపారు.i

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**బెజ్జంకి**



ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకని తరలిస్తున్న ట్రాక్టర్ని ఆదివారం ఉదయం బెజ్జంకి ఎస్ఐ కృష్ణ రెడ్డి స్వాధిన పరుచుకొని స్టేషన్ కి తరలించారు. వివరలోకి వెళ్తే గాగిల్లాపూర్ మోయ తుమ్మెద వాగు నుండి అక్రమంగా ఇసుకని తరలిస్తున్న ట్రాక్టర్ని ఎస్ఐ కృష్ణ రెడ్డి స్వాధిన పరుచుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలింపునకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## హనుమాన్ స్వాములు భద్రాచల రాములవారి సన్నిధికి పాదయాత్ర



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామానికి చెందిన హనుమాన్ స్వాములు భద్రాచల రాములవారి సన్నిధికి పాదయాత్ర ద్వారా మండు టెండలో బయలుదేరిన స్వాములు వారికి ఎలాంటి ఆటంకం జరగకుండా భద్రాచల రాముల వారి ఆశీస్సులు నిండుగా ఉండాలని మాల విరమణకు ఎలాంటి ఆటంకం జరగకుండా శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని కోరుకుందాం, 20 మంది స్వాములు పాదయాత్రతో బయలుదేరి ఈ రోజు దీక్షకుంట్ల గ్రామం నుండి మైబాద్ వరకు పాదయాత్ర ద్వారా చేరుకున్నారు .పాదయాత్రలో బయలుదేరిన స్వాములు , గురుస్వామి కోలా ప్రవీణ్ స్వామి, అక్కినపల్లి వెంకటస్వామి, అక్కినపల్లి సిద్ధార్థ స్వామి, కూస సాంబ నరసయ్య స్వామి, మురుసు ప్రేమాకర్ స్వామి, ముడుసు సిద్దు స్వామి, శివాజీ స్వామి, దొనికిన రమేష్ స్వామి, తోట దుర్గయ్య స్వామి, ముడుసు ప్రశాంత్ స్వామి, ధనియాల కన్నయ్య స్వామి, మహేష్ స్వామి, పాదయాత్ర ద్వారా భద్రాచలం చేరుకోబోతున్న స్వాములు

## విద్యార్థుల జీవితాలతో ఇంటర్ బోర్డు చెలగాటం

బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దేగ అనిల్ కుమార్



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

ఇంటర్ విద్యార్థులతో ఇంటర్ బోర్డు చెలగాటం ఆడుతుందని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దేగ అనిల్ కుమార్ అన్నారు.ఇంటర్ పబ్లిక్ పరీక్షలలోని ప్రశ్నలకు విద్యార్థుల సరైన సమాధానాలు రాసిన కూడా ఇంటర్ బోర్డు తక్కువ మార్కులు వేయడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు.ఇంటర్ బోర్డు సీనియర్ అధ్యపకులచే మూల్యాంకనం చెపిస్తే ఇలాంటి తప్పిదాలు జరగవని అయన అన్నారు. తక్కువ మార్కులు వచ్చాయని ఎంతో మంది విద్యార్థులు మనస్తాపానికి గురి అయ్యారయని అన్నారు.అధికారులు విద్యార్థులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలంలోని పంతంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-1999 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థినీ,విద్యార్థులు మండల పరిధిలోని ధర్మోజీ గూడెం గ్రామశివారు జయశ్రీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన సిల్వర్ జూబ్లి (25 సంవత్సరం)ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.సరిగ్గా 25 ఏళ్ల తరువాత వారంతా ఒక చోటచేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు.విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు సత్తయ్య,అంజయ్య,ద్వైవాదీనం,సంజీవరెడ్డి,పాపయ్య,సత్యనారాయణ ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు.అనంతరం తోటి విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని వారివారి కష్ట సుఖాలు తెలుపుకుని మోమెంటోలు అందజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు శాగ చంద్రశేఖర రెడ్డి,వెంకట్ రెడ్డి,మల్లేష్,వేణు కుమార్, సుధాకర్ లింగస్వామి, ముత్యాలు,జెనంద, మహేందర్,సురేష్,గోవర్ధన్, మహేశ్వర్,హిమబిందు, మహేశ్వరి శ్రావణి ,జ్యోతి ,మంజుల శోభరాణి ,సంధ్యారాణి, పారిజాత ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ ఎస్సై మహేందర్. చేతుల మీదుగా ఉద్యమకారుల సిడి విడుదల




వలిగొండ మే 27 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన అమరులకు జ్ఞాపకాలను గుర్తు చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం.ఆధ్వర్యంలో ఆదివారం వలిగొండ ఎస్సై డి మహేందర్ చేతుల మీదుగా సిడి విడుదల చేశారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్. మాట్లాడుతూ. ఆనాటి తెలంగాణ.రాష్ట్రం కోసం. కొట్లాడి అమరులైన కుటుంబాలను గుర్తు చేసుకుంటూ అనేక కష్టాలకు నష్టాలకు గురైన ఉద్యమకారులను గుర్తించాలని ఆనాటి పోరాటాలను జ్ఞాపకం చేసుకుంటూ భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో సిడి విడుదల చేయడం జరిగిందన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు తెలంగాణ ఉద్యమకాలరుల ఫోరం. పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు ఈ సమావేశంలో. మల్లం వెంకటేశం కన్నె కంటి శ్రీనివాసచారి. మంటి. రమేష్. జోగు అంజయ్య.దేగల అంజయ్య. ఎస్ బిక్షపతి. మంటి.. శంకర్. మంటి లింగయ్య.మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆకాశాన్నంటుతున్న నిత్యావసర ధరలు - ప్రజలపై పెరిగిన భారం

ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

బలహీన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ మోతి రాయలింగు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల ఆదివారం రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ అధ్యక్షుడు అడ్వకేట్ మోతి రాయలింగు తన కార్యాలయంలో మాట్లాడుతూ.నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానందుతున్నాయని, పెరుగుతున్న ధరలు సామాన్యులకు గుది బండగా మారాయని, ధరల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని . ఇప్పటికే పెరుగుతున్న ఎండలకు తోడు నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు రోజు రోజుకు పెరగటంతో సామాన్య మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ధరలను నియంత్రించడం కోసం లిజిల్లాల వారీగా ధరల పర్యవేక్షణ కమిటీలు ఉన్నా, అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. పన్నుల పేరుతో ప్రజలపై భారం వేస్తున్న ప్రభుత్వాలు.. నిత్యావసర ధరల నియంత్రణకు ప్రయత్నించకపోవడం చాలా బాధాకరమన్నారు.ఇప్పటికైనా పెరుగుతున్న ధరలను అరికట్టడానికి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కాంపల్లి.హరిచరణ్ వాసాల శంకర్, నల్లమలపు రాము, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.




## గుండె పోటు రాకుండా ఉండాలంటే రోజు వ్యాయామం తప్పనిసరి

టచ్ ఆస్పటల్ కార్డిలోజిస్ట్ డాక్టర్.రమేష్ ఎల్ రాథోడ్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణంలో.ఆదివారం రాముని చేరువు కట్ట పైన వాకర్ రీడింగ్ రూమ్ ఆవరణలో రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టచ్ హాస్పిటల్ సహకారంతో ప్రముఖ గుండె వైద్యానిపుణులు డాక్టర్ రమేష్ ఎల్ రాథోడ్ గుండె నివారణ కొరకు పలు సూచనలతో అవగాహన కలిపించినరు. .గుండె పోటు రాకుండా ఉండాలంటే రోజు క్రమం తప్పకుండ వ్యాయామం, వాకింగ్ ,జాగింగ్ చేయాలనీ మరియు స్మోకింగ్ ,డ్రింకింగ్ మత్తుపానియాలు చేయడం మానుకోవాలని, ఆకు కూరలు విరివిగా తీసుకోవాలని, ఆయిల్ ఫుడ్స్ కు దూరం గా ఉండాలని మరియి 3,6 నెలలకు ఒక్కసారి టోటల్ బాడీ చెకప్ చెప్పించుకోవాలని కోరినారు.. గుండె జబ్బుల పై వాకర్స్ అడిగిన పలు ప్రశ్నలకు సవధానంగా కార్డిలోజిస్ట్ సమాధానం చెప్పినారు..ఈ సందర్భంగా వాకర్స్ కు ,సింగరేణి విశ్రాంత కార్మికులకు, సీనియర్ సిటిజన్స్ కు, మహిళా వాకర్స్ 230 మందికి ఉచితంగా బి.పి ,షుగర్ పరీక్షలు చేసినారు.

ఈ కార్యక్రమం లో ప్రముఖ కార్డిలోజిస్ట్ డాక్టర్.రమేష్ ఎల్ రాథోడ్, డాక్టర్.వికాష్ జనరల్ మెడిసిన్, టచ్ హాస్పిటల్ డైరెక్టర్స్ ఎం.సంపత్ రావు ,సుభాష్ చంద్ర రెడ్డి , రవికాంటి వెంకటేష్ గుప్త,మార్కెటింగ్ విభాగం అనిల్ ,వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, సురభి రవి కుమార్,రమేష్ రావు, ఉపాధ్యక్షులు తాలిబ్ ఖాన్ ,బూర్ల గ్యాని ,ఫిట్నెస్ గురువు జి.ప్రభాకర్ రావు ,సలహాదరులు ,కార్యవర్గ సభ్యులు జి.సత్యనారాయణ మూర్తి ,%హా% రావు, వేముల వీర స్వామి , రంరెడ్డి టీచర్, విశ్వేశ్వర్ శర్మ , %ఋ% సింగ్, రాంబాబు హైటెక్ సిటీ ,వీర శంకర్ సార్ ,లక్ష్మణ్ ,తోట రామ్ మోహన్ ,కిరణ్, మహిళా వాకర్స్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి!..

ఆంజనేయ సేవా సమితి జిల్లా అధ్యక్షులు సభావత్ బలరాం లాల్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కరీంనగర్ లో అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, అరెస్ట్ చేసిన దీక్షా స్వామీజీలను వెంటనే విడుదల చేయాలని ఆంజనేయ సేవా సమితి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సభావత్ బలరాం లాల్ డిమాండ్ చేశారు.శనివారం రాత్రి సమయంలో కరీంనగర్ లో జరిగిన సంఘటనపై వీడియో విడుదల చేసిన ఆయన హనుమాన్ దీక్షా స్వాములపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడాన్ని ఖండించారు. కరీంనగర్ లో హనుమాన్ దీక్షా స్వాముల ర్యాలీ సందర్భంగా ఓ వ్యక్తి తల్వార్ తిప్పుతూ.. వేరే విధంగా ప్రవర్తించడంతో స్వామీజీలు ఆ వ్యక్తిని అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు.



ఇంతలో అక్కడికి వచ్చిన పోలీసులు సంయమనంతో సమస్యను పరిష్కరించాల్సింది పోయి స్వాముల పట్ల దురుసుగా ప్రవర్తించారని, స్వాములనే అరెస్ట్ చేసి తీసుకెళ్లే క్రమంలో ఓ స్వామి డోర్ పట్టుకొని ఉన్నా పోలీస్ వాహనాన్ని స్పీడ్ గా తీసుకెళ్లారని తెలిపారు. గొడవ జరినప్పుడు సంయమనం పాటించకుండా రెచ్చగొట్టే ప్రయత్నం చేసి స్వామీజీలను అరెస్ట్ చేశారని, పైగా స్వామీజీలు బూతులు మాట్లాడినట్లు చెబుతున్నారని అన్నారు. మీ పని శాంతిభద్రతలను నిర్వహించడం, సమస్యలను సృష్టించడం కాదు అని చెప్పారు. తెలంగాణ డీజీపి, కరీంనగర్ పోలీసులు శాంతిభద్రతలను కాపాడకుండా ప్రజలపై లాఠీచార్జి చేస్తున్నారని, దయచేసి వాస్తవాలను గుర్తించి, తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆంజనేయ సేవా సమితి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సభావత్ బలరాం లాల్ కోరారు. అలాగే అరెస్ట్ చేసిన హనుమాన్ దీక్షా స్వామీజీలను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు.

## గ్రామ దేవతల ఆలయ నిర్మాణానికి రూ.9,00,000/-లక్షల భారీ విరాళం

షాద్ నగర్ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయం

బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మొర్ర క్రాంతి రెడ్డి

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

భగవంతుడి కృప భక్తులందరికీ ఉండాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మొర్ర క్రాంతి రెడ్డి అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ లో గ్రామదేవతల ఆలయాల పునర్నిర్మాణానికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మొర్ర క్రాంతి రెడ్డి 9,00,000/-లక్షల రూపాయలు భారీ విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగవంతుడి కృప భక్తులందరూ చల్లగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మొర్ర క్రాంతి రెడ్డి అన్నారు.అందువల్ల నా వంతు సహాయ అర్థంగా నేను సహాయాన్ని అందిస్తున్నాను.ఆ భగవంతుడి కృపతో మున్ముందు అనేక దైవ కార్యక్రమాలకు చెనుకుంటాను అని సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,కౌన్సిలర్స్ మాదారం నరసింహా గౌడ్, అనిత శ్రీనివాస్ గౌడ్, బ్యాగరి ప్రసన్న లత యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గణేష్ గౌడ్,బండి కృష్ణ,కటికే జాంగిర్,వీరమోని శ్రీనివాస్ ముదిరాజ్,వడ్ల విష్ణు,కరోళ్ళ లక్ష్మయ్య,మేకల రాఘవేందర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## సర్వీస్ రోడ్డు లోపం..వడ్ల లారీ బోల్తా.

స్పష్టంగా కనబడుతున్న సంబంధిత అధికారుల డొల్లతనం.

తప్పిన ప్రమాదం.. డ్రైవర్ క్షేమం..

జిఎంఆర్,ఇండియన్ సడక్ రోడ్డు అధికారులు స్పందించి తగు జాగ్రత్తలు తీసుకోండి:వాహనదారుల డిమాండ్.

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:**

సర్వీస్ రోడ్డు నిర్వహణ లోపంతో తరచుగా ప్రమాదాలకు గురవుతుంది కేశంపేట బైపాస్ పక్కన ఉన్న రెండు వైపులా సర్వీస్ రోడ్డు..గత సంవత్సరం జరిగిన సంఘటన మరవకముందే అచ్చం అలాంటిదే జరగడం అందరిని భయాందోళనకు గురిచేసింది. కాకపోతే ఆరోజు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా, నేడు ఆలాంటిది జరగక పోవడం కాస్త ఉపశమనం కలిగించేదే.జిఎంఆర్,ఇండియన్ సడక్ రోడ్డు షాద్ నగర్ బైపాస్ కేశంపేట్ రోడ్ చౌరస్తాలో సర్వీస్ రోడ్డు సరిగ్గా లేక లోడుతో ఉన్న వడ్ల లారీ కింద పడిపోవడంతో భారీ ప్రమాదం తప్పింది.సమయానికి ఎవరు లేనందున ప్రమాదం తప్పింది.లారీ డ్రైవర్ క్షేమము...సంగారెడ్డి నుండి షాద్ నగర్ పరిధిలోని రైస్ మిల్లుకు రాత్రి తెల్లవారుజామున 3:00 గంటలకు చేరుకున్నది.కమ్మదనం గ్రామం వెళ్లే రోడ్డు పక్కన సర్వీసు రోడ్డు చాలా కిందికి ఉండడంతో లోడుతో ఉన్న లారీ అదుపుతప్పి కింద పడిపోయింది.గతంలో ఇక్కడ దస్తుతో ఉన్న టిప్పర్ ఇలాగే అదుపుతప్పి బైక్ పై వెళుతున్న వ్యక్తి పై పడటంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.సర్వీస్ రోడ్డు చాలా కిందకు ఉన్నందున లోడ్ బండ్లు కింద పడిపోతుండటం గమనించాలి.చిన్న వాహనాలు,కార్లుకు ఇంజన్ రోడ్డుకు తగలడంతో ఇంజన్,ఇతర భాగాలు,దెబ్బతింటున్నావని ప్రత్యక్షంగా చూసిన వ్యక్తులు,డ్రైవర్లు,స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా సంబంధిత, ఎన్ ఎచ్ ఏ 1, (జిఎంఆర్) ఇండియన్ సడక్ అధికారులు స్పందించి సర్వీసు రోడ్లను సరిచేయాలని కోరుతున్నారు.మున్ముందు మరిన్ని జరగకుండా ఉండాలంటే జిఎంఆర్,ఇండియన్ సడక్ రోడ్డు అధికారులు స్పందించి తగు జాగ్రత్తలు తీసుకోండి:వాహనదారుల డిమాండ్ చేస్తున్నారు..ఉదయం వడ్ల లారీతో వెళ్తున్న వాహనం బోల్తా పడటంతో భారీ ప్రమాదం తప్పింది..ప్రజల భద్రత, వాహనదారులు,రహదారులు రహదారులు బాధ్యత సంబంధిత అధికారులు పట్టించుకోకపోతే ఇంకేవరు పట్టించుకుంటారని అంటున్నారు..ఏది ఏమైతేనేమి పెద్ద ప్రమాదం తప్పిందనే చెప్పవచ్చు.



# యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**ఫిషర్మెన్ కమిటీ రాష్ట్ర నాయకుడు బుడ్డా నరసింహ ముదిరాజ్**

**భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్ సామాగ్రి,టీ షర్ట్స్ బహుకరణ**

**షాద్ నగర్/ ప్రజా గొంతుక ప్రతినిధి**



యువత చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో ప్రతిభావంతులుగా ఎదగాలని ఫిషర్మెన్ కమిటీ రాష్ట్ర నాయకుడు ఎలికట్ట గ్రామ మాజీ వార్డు సభ్యుడు కాంగ్రెస్ యువ నేత బుడ్డా నరసింహ ముదిరాజ్ అన్నారు. ఆదివారం మాల్ ఎలికట్ట గ్రామ యువకులకు భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ సామాగ్రితో పాటు టీ షర్ట్స్ ని గ్రామ యువ క్రీడాకారులకు యూత్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా బుడ్డా నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ క్రీడలు స్నేహపూరిత వాతావరణంలో సాగాలని క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు మెలగాలని గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో తమ తమ ప్రతిభను కనబరిచి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు చదువుల్లోనూ క్రీడల్లోనూ రాణించి గ్రామానికి కన్నవారికి మంచి పేరును సంపాదించి పెట్టాలని సూచించారు ఎందరో క్రీడాకారులు నేడు దేశానికి ఆడుతున్నారంటే వారు ఎంతో క్రమశిక్షణతో పట్టుదలతో శ్రమించి తమ ప్రతిభకు సానబెట్టారని ప్రతి క్రీడాకారుడు దేశానికి ప్రాతినిధ్యం వహించాలనే పట్టుదలతో ముందుకు సాగాలని కోరారు. భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు భగత్ సింగ్ యూత్ అండగా ఉంటుందని విద్య, క్రీడా, వైద్య రంగాలతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలే లక్ష్యంగా భగత్ సింగ్ యూత్ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండి యూసుఫ్, శ్యాంకుమార్, గడ్డమీద శీను, బుడ్డొల్ల సురేష్, కావలి నరేష్ ,కిరణ్, కావలి రాజేష్, రాము,డిల్లి శివ,శ్రీకాంత్, పిట్టల జంగయ్య, వెంకటేష్ ,అంజి, ప్రసాద్, నరేష్, మణికంఠ, గిరి, రాజేష్, శ్రీధర్, భగత్ సింగ్ యూత్ సభ్యులు యువ క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల ఆటవిక చర్యల వలన తీవ్రంగా నష్టపోతున్న సామాన్య ప్రజలు.జిల్లాఎస్పీ

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల తెలంగాణ-ఛత్తీస్గడ్ సరిహద్దు గ్రామమైన భీమారం సమీప అటవీ ప్రాంతంలో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన మిలీషియా అమర్చిన బూబిట్రాప్స్ వలన ఇద్దరు అదీవాసి మహిళల రెండు కాళ్ళకు తీవ్ర గాయ్యాలయ్యాయి.ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారు చివరకు బ్రతికి బయటపడినారు.నిషేధ సిపిఐ మావోయిస్టు పార్టీ మిలీషియా చేస్తున్న ఆటవిక చర్యల వలన అమాయకపు ఆదివాసి ప్రజల ఆస్తులకు,ప్రాణాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు.ఇటీవల కాలంలో పూసుగుప్ప అటవీ ప్రాంతంలో నిషేధిత మావోయిస్టులు దురాలోచనలతో ఏర్పాటు చేస్తున్న బూబీట్రాప్స్, ఐఈడి ల వలన ఆయా అటవీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలు భయభ్రాంతులకు గురౌతున్నారు.అదేవిధంగా పూసగుప్ప మరియు ఉంజుపల్లి గ్రామాల మధ్య రహదారికి అడ్డంగా చెట్లను నరికి పడేసి ఆదివాసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించారు.ఒకవైపు ప్రభుత్వాలు ఆదివాసి ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ వారిని అభివృద్ధి చేస్తుంటే,మరో వైపు మావోయిస్టులు మిలీషియా చేత దుశ్చర్యలకు పాల్పడుతూ ఆదివాసీ ప్రజలను ఆటవిక జీవితానికే పరిమితం చేస్తున్నారు.ఇలాంటి చర్యల వలన మావోయిస్టుల ఆలోచించుకోవాల్సిన అవసరం మావోయిస్టులకు ఎంతైనా ఉంది అన్నారు.మావోయిస్టు పార్టీకి చెందిన మిలీషియా వలన ఆదీవాసి ప్రజలకు నష్టమే తప్ప ఎలాంటి లాభం లేదని ప్రజలు గ్రహించాలన్నారు.ఇప్పటికైనా తమ ప్రాంత అభివృద్ధి కోసం,తమ భవిష్యత్ కోసం ఇలాంటి పద్ధతులను మానుకొని మావోయిస్టు పార్టీని వీడి పోలీసుల ఎదుట లొంగిపోయి సాధారణ జీవితం గడపాలని కోరారు

# స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన జిల్లా సందీప్‌పాల్గొన్న జిల్లా రాజయ్య







**ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బీడీ కాలనీ లో జిల్లా రాజయ్య ,జిల్లా సందీప్ లు, సుమారు 100 మంది హనుమాన్ దీక్ష స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి, ఆంజనేయ స్వాములకు స్వయంగా వడ్డించారు. ప్రత్యేకంగా హనుమాన్ పూజలు నిర్వహించారు. 'జై భోలో హనుమాన్ మారాజ్కో' నినాదం, 'శ్రీ ఆంజనేయం.. ప్రసన్నాంజనేయం' అనే దండకం ఆలయాల్లో హోరెత్తుతున్నది. 'జయ హనుమాన జ్ఞానగుణ సాగర' చాలీసా మంత్రం స్వాములు పలికారు. భజన కార్యక్రమాల అనంతరం హనుమాన్ దీక్ష భక్త స్వాములకు భిక్ష ఏర్పాటు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుర్రపు బాలరాజు, హరికృష్ణ , సందీప్ గౌడ్ యాకం, శీనన్న తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుపై ఆకస్మిక దాడి భారీగా మద్యం స్వాధీనం





**-ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ ఎలాంటి అనుమతి లేకున్నా..**

**నగరంలో బెల్ట్ షాపుల జోరు**

**-శాకరాసి కుంటకు చెందిన ఎనగందుల**

**సృజన భర్త రాజు బెల్ట్ షాపులో అక్రమంగా నిల్వ చేసిన**

**రూ. 1,95,450/- విలువైన మద్యం స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు**

**వరంగల్, మే 26 (ప్రజా గొంతుక):**

గ్రేటర్ వరంగల్ కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు విశ్వాసనీయ సమాచారంతో టాస్క్‌ఫోర్స్ మరియు మిల్స్‌కాలనీ పోలీసులు, మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాకరాసి కుంట ఎస్సీ కాలనీ లోని ఎనగందుల సృజన భర్త రాజు వయస్సు 30 ఎస్సీ "మాదిగ" బెల్ట్‌షాప్, ఇంటి నం 16-3-394/1 శాకరాసి కుంట ఎస్సీ కాలనీ వరంగల్, బెల్ట్ షాపు నిర్వహిస్తూ.. ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తూ.. ఎటువంటి అనుమతులు లేకున్నా, అక్రమంగా మద్యం నిలువ చేసి అమ్ముతున్న బెల్ట్ షాప్ పై దాడి చేసి 1,95,450/- రూపాయల విలువగల మద్యంను స్వాధీనపర్చుకొని, మద్యంను మద్యం అమ్ముతున్న ఎనగందుల సృజన అనే నిందుతురాలిని విచారణ నిమిత్తం మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించడం జరిగింది. ఈ అక్రమ మద్యం పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్ రవికుమార్, ఎస్సై శరత్ కుమార్, హెచ్సి అశోక్, పీసీ లు అంజయ్య, పాషా, సాంబరాజు మరియు మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ సిబ్బందిని కమీషనర్ ఆఫ్ పోలీస్ వరంగల్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# ఘనంగా యువ నాయకుడి జన్మదిన వేడుక



**ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం**

నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ నందు నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం,మధారి గూడెం గ్రామానికి చెందిన ఎమ్మెల్సీ యం.సి.కె.ఆర్ వీరాభిమాని,ఆవుల వెంకట్ యాదవ్ జన్మదిన వేడుకలను,నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి సమక్షంలో ఘనంగా జరిగాయి.ఎమ్మెల్సీ యం.సీ కోటిరెడ్డి బర్త్డే కేకును కట్ చేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం వెంకట్ యాదవ్ ఎమ్మెల్సీ ఆశీస్సులను పొందారు.ఈ వేడుకలలో యువ నాయకులు శ్రావణ్, కంపాసాటి వెంకన్న యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రురాలి పెళ్లిరోజు వేడుక జరిపిన మిత్ర బృందం





**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పదవ తరగతి మిత్రులు వలబోజు రమాదేవి పెళ్లిరోజు మరియు గూడపాటి సతీష్ జన్మదిన వేడుకలు 1990 -91 పదవ తరగతి బ్యాచ్ మిత్ర బృందం అంతా కలిసి ఆనందంగా జరుపుకున్నారు.వీరు ఇరువురు సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు అందజేశారు ఈరోజుల్లో అయినవాళ్లే వాళ్లే పట్టించుకోని ఈ రోజుల్లో మిత్రులు అందరూ కలిసి.పెళ్లిరోజు జరిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు,పొన్నం రామకృష్ణ ,ఎడారి సత్యనారాయణ.వందే త్రిమూర్తులు. తులు ముత్తారం శ్రీనివాసచారి. గోడపాటి సతీష్. తడికల రాజకుమార్. కొంగూరి వెంకటేశ్వర్లు. భయ్యా రాజారావు. బత్తుల వెంకటేశ్వర్లు

దోమల రాజేశ్వరి.వలబోజు రమాదేవి. బంధ నాగమణి.లక్ష్మి. ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు జిల్లా యల్లమ్మ కుటుంబానికి అండగా నిలిచిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



**ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా//**

**నాగార్జున సాగర్ నియోజక వర్గం// తిరుమలగిరి//**

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం,తిరుమలగిరి సాగర్ కేంద్రంలో జిల్లా యల్లమ్మ మరణించిన విషయం సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డివీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,మాజీ యంపిపి,తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,ఇస్రం లింగస్వామి,గజ్జల శివానంద రెడ్డి,పొలోజు రమేష్ చారి,గజ్జల నాగార్జున రెడ్డి, బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్ మరియు తిరుమలగిరి సాగర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్పోర్ట్ కాలనీ అసోసి యేషన్ అధ్యక్షులు గా వై సురేష్ గౌడ్



**ఎయిర్పోర్ట్ కాలనీ అభివృద్ధికి నా వంతు సహాయం సహకారాలు**
**రాజేంద్ర నగర్ /మే 26(ప్రజా గొంతుక)**

శంషాబాద్ మున్సిపల్ పరిధిలో ని

ఎయిర్పోర్ట్ కాలనీ లో వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నంబర్.1515/2006. ఎయిర్పోర్ట్ కాలనీ,పోచమ్మ గుడి దేవాలయంలో ఎయిర్పోర్ట్ కాలనీ ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది. ఎయిర్పోర్ట్ కాలనీ అధ్యక్షులుగా సురేష్ గౌడ్, ఏకగ్రీవ ఎన్నిక, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సురేష్ గౌడ్ మాట్లాడుతూ నా వంతు సహాయ సహకారాలు అందించి కాలనీ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎయిర్పోర్ట్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వై. సురేష్ గౌడ్ తెలిపారు

వైస్ ప్రెసిడెంట్: బూడిది రమేష్ ముదిరాజ్ వైస్ ప్రెసిడెంట్: రాచమల్ల గణేష్ జనరల్ సెక్రటరీ: బొల్లు సంజయ్ (బంటి) జాయింట్ సెక్రెటరీ: వైహనుమంతరావు జాయింట్

సెక్రెటరీ : జి. శ్రీనివాస్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్: జెనిగా మల్లేష్ యాదవ్ ట్రెజరర్: వై. శ్రీకాంత్ గౌడ్ (టింకు)ట్రెజరర్ : చెక్కల సిద్ధులు ముదిరాజ్ బీసీ సెల్

కల్లెం శ్రావణ్ గౌడ్ ఎస్టీ సెల్: వెంకటేష్ నాయక్ఎస్సీ సెల్: బొల్లు సుధీర్ (టింకు) . కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు, సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధి కొరకై, ప్రజా సమస్యలు నిష్కారానికి అందుబాటులో ఉంటామని కమిటీ సభ్యులు తెలియజేశారు.



## ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**

చౌటుప్పల్ మండలంలోని పంతంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-1999 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థినీ,విద్యార్థులు మండల పరిధిలోని ధర్మోజీ గూడెం గ్రామశివారు జయశ్రీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన సిల్వర్ జూబ్లి (25 సంవత్సరం)ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.సరిగ్గా 25 ఏళ్ల తరువాత వారంతా ఒక చోటచేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు.విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు సత్తయ్య,అంజయ్య,ద్వివాదీనం,సంజీవరెడ్డి,పాపయ్య,సత్యనారాయణ

ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు.అనంతరం తోటి విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని వారివారి కష్ట సుఖాలు తెలుపుకుని మోమెంటోలు అందజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు శాగ చంద్రశేఖర రెడ్డి,వెంకట్ రెడ్డి,మల్లేష్,వేణు కుమార్, సుధాకర్ లింగస్వామి, ముత్యాలు,జెనంద, మహేందర్,సురేష్,గోవర్ధన్, మహేశ్వర్,హిమబిందు, మహేశ్వరి శ్రావణి ,జ్యోతి ,మంజుల శోభరాణి ,సంధ్యారాణి, పారిజాత ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్///**
**నల్లగొండ జిల్లా //నాగార్జున సాగర్ నియోజక వర్గం// తిరుమలగిరి//**

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం, తిరుమలగిరి సాగర్ కేంద్రంలో రావులపాటి సైదులు చెట్టు మీద నుంచి క్రింద పడి తుంటి భాగంలో కట్టు కట్టించడం జరిగింది...సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకుని పరామర్శించి వారికి వారి కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,మాజీ యంపిపి,తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,ఇద్రం లింగస్వామి,గజ్జల శివానంద రెడ్డి,పొలోజు రమేష్ చారి,గజ్జల నాగార్జున రెడ్డి, బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గద్దం సజ్జన్ మరియు తిరుమలగిరి సాగర్ గ్రామస్తులు పాల్గొన్నారు....



# బెల్లి లలితక్క ఆశయాలను కొనసాగిస్తాం

**టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్.**
**భువనగిరి మే 27 ప్రజా గొంతుక ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో అమరవీల స్థూపం వద్ద బెల్లి లలిత చిత్రపటానికి తంగళ్ళపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 25వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తంగళ్ళపల్లి. రవికుమార్ మాట్లాడుతూ పాటనే జీవితంలో మలుచుకొని చివరి శ్వాస వరకు, స్వ రాష్ట్రం కోసం తెలంగాణ అస్తిత్వం కోసం, ఉద్యమించిన వీర వనిత, నిరుపేద కుటుంబంలో పుట్టి పొట్టకూటికోసం పత్తి మిల్లులో పనిచేసి, అక్కడ కార్మికుల హక్కుల కోసం సిఐటియులో చేరి కార్మిక హక్కులను సాధించింది, ఫ్లోరైడ్ తో బాధపడుతున్న ప్రజలను తన పాట ద్వారా చైతన్యపరిచి, 1996లో ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఐక్యవేదిక ఏర్పాటు చేశారు ఈ నేపథ్యంలో 1997 మార్చి 8న భువనగిరి లో. జరిగిన దగబద్ద తెలంగాణ సభలో బెల్లి. లలితక్క కీలక పాత్ర పోషించింది ఆ తర్వాత సూర్యాపేట జిల్లాలో తెలంగాణ మహాసభలో తన పాట ద్వారా జనాలను చైతన్యపరిచింది, తన ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది దుండగులు ఆమెను హతమార్చడం జరిగింది, తెలంగాణ ప్రభుత్వం బెల్లి లలితక్క కుమారుడిని ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి, ట్యాంక్ బండ్ పై విగ్రహం ఏర్పాటు చేయాలి, అమరవీరుల కుటుంబాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలనీ కొనియాడారు, ఈ కార్యక్రమంలో



బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, బెల్లి లలిత కుటుంబ సభ్యులు, బెల్లీ సూర్యప్రకాష్, గాయకురాలు వెన్నెల,మొహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ (తాహెర్),

ప్రధాన కార్యదర్శి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం పిట్టల బాలరాజ్ సేవాదల రాష్ట్ర కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు

### దోరెపల్లి లింగమ్మని పరామర్శించి ఆర్థిక సహాయం

## అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్/// నల్లగొండ జిల్లా//**
**నాగార్జున సాగర్ నియోజక వర్గం //కొసలమర్రి**

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, అనుముల మండలం,కొసలమర్రి గ్రామవాస్తవ్యులు అయినటువంటి దోరెపల్లి లింగమ్మకి కాలు జారి క్రింద పడిందని తెలుసుకుని పరామర్శించి వారికి వారి కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,మాజీ యంపిపి,తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,ఇద్రం లింగస్వామి,గజ్జల శివానంద రెడ్డి,పొలోజు రమేష్ చారి,గజ్జల నాగార్జున రెడ్డి, బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గద్దం సజ్జన్ మరియు తదితరులు పాల్గొన్నారు....



## సేవ రత్న జాతీయ అవార్డు 2024 ఎంపికైన రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్

**ప్రజా గొంతుక మే 26 ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**

దేవరకొండ నియోజకవర్గం గుండ్లపల్లి (డిండి )మండలంలోని కొత్తతండా గ్రామపంచాయతీకి చెందిన కొర్ర. కిషన్ నాయక్ గత 10 సంవత్సరాలగా వివిధ రంగాల్లో మరియు సమాచార హక్కు చట్టం 2005 మీద ప్రజలలో అవగాహనా కలిపిస్తూనందుకు గాను బహుజన సాహితి అకాడమీ వారు ఇతని సేవలను గుర్తించి సేవరత్న జాతీయ అవార్డు 2024 గాను ఎంపిక చేశారు. బహుజన సాహితి అకాడమీ అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్ మరియు బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోనే బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూనేలో నిర్వహించే బహుజన రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా సేవ రత్న నేషనల్ అవార్డును అందజేయనున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కన్ఫరెన్స్ లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరైవుతారని తెలిపారు. ఈ అవార్డు సెలెక్ట్ చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మరియు బహుజన అకాడమీ వారికీ కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకుగాను మరింత ఉత్సాహంతో అవగాహనా కలిపిస్తూ,



పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని %=×% రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్ తెలిపారు.

## హుజూర్ నగర్ పట్టణంలో జూన్9న కంఠమహేశ్వర స్వామి(కాటమయ్య) పండుగ

**ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్**

హుజూర్ నగర్ పట్టణ గౌడ కులస్తుల కుల దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి(కాటమయ్య) పండుగను గౌడ కుల పెద్దలైన పెద్ద గౌడ్స్ బెల్లంకొండ చిన్న వెంకటేశ్వర్లు గౌడ్ (చిరంజీవి గౌడ్) సోమగాని రామ్మూర్తి గౌడ్ తండు ఉపేందర్ గౌడ్ ఐల ప్రభాకర్ గౌడ్ సమక్షంలో గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు వల్లపు దాసు కృష్ణ అధ్యక్షతన కుల పెద్దలందరితో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో కాటమయ్య పండుగను జూన్ 09 ఆదివారం రోజున కాటమయ్య పండుగను జరుపుటకు గౌడ కుల పెద్దలందరూ నిర్ణయించినారు.ప్రతి ఒక్క గౌడ కుటుంబ సభ్యులందరూ పండుగకు హాజరై విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ కల్లుగీత కార్మికులు గౌడ ప్రజా ప్రతినిధులైన మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ మాజీ కలాలి అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు గౌడ్ గౌడ యువజన సంఘం అధ్యక్షులు బెల్లంకొండ అమర్ గౌడ్ కల్లుగీత కార్మికుల పనివారుల సంఘం జిల్లా అధ్యక్షులు పాలకూరి బాబుగౌడ్ కలాలి కమిటీ వైస్ అధ్యక్షులు బాల బోయిన సత్యనారాయణ గౌడ్ కౌన్సిలర్ ఎరగని గురవయ్య గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ ఎరగని బాబు గౌడ్ యువజన సంఘం నాయకులు పండ్ల హుస్సేన్ గౌడ్ తండు సాయిరాం గౌడ్ దొంతగాని రమేష్ అడ్వకేట్ కుక్కడపు నరసింహారావు గౌడ్ గౌడ్ పుట్ట నరసింహ గౌడ్ దొంతగాని శ్రీను గౌడ్ బెల్లంకొండ వెంకట్ నారాయణ గౌడ్ ఎలక వెంకటేశ్వర్లు గౌడ్ వల్లపు దాసు వెంకటేశ్వర్లు గౌడ్ గండు పరశురాములగౌడ్ వల్లపు దాసు సాయన శీను గౌడ్ చనగోని సైదులు గౌడ్ కుక్కడకు రామకృష్ణ గౌడ్ బత్తిని వీరప్రసాద్ గౌడ్ కుక్కడపు లింగయ్య గౌడ్ వట్టికూటి నాగేశ్వరరావు గౌడ్ మద్దెల వీరస్వామి గౌడ్ సోమ గాని కాశి గౌడ్ నర్సింగ్ సతీష్ గౌడ్ బంటు వెంకన్న గౌడ్ వల్లపు దాసు నారాయణ గౌడ్



కప్పల హుస్సేన్ గౌడ్ ఐల వెంకన్న గౌడ్ అనంత రమేష్ గౌడ్ సోమగాని నరసింహ గౌడ్ కుక్కడపు శ్రీను గౌడ్ వల్లపు దాసు శ్రీను గౌడ్ వల్లపు దాసు కోటయ్య గౌడ్ తదితర గౌడ గీత కార్మికులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆర్థిక సహాయం

**ప్రజా గొంతుక న్యూస్**

మంచిర్యాల జిల్లా.దండేపల్లి మండల కేంద్రంలో ఇటీవల ఉపాధి హామీ పనులకు వెళ్లే మార్గ మధ్యంలో ట్రాలీ బోల్తాపడి ప్రమాదానికి గురైనా వారిని పరామర్శించి, 18 కుటుంబాలకు 25%న్రా% బియ్యంతో పాటు ఒక్కొక్క కుటుంబానికి (10,000) రూపాయలు ఆర్థిక సహాయం మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అందజేసినారు వారి కుటుంబాలకి బాసటగా నిలుస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.





# ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు

మాజీ సర్పంచ్ వి. ఛత్రు నాయక్

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

అమ్రాబాద్ మండలంలోని వట్టువర్లపల్లి గ్రామంలో గత రెండు మూడు నెలలుగా ఆశ్రమ పాఠశాల హాస్టల్ దగ్గర ఉన్న మోటారు పూర్తిగా కాలిపోవడంతో ఎన్నో రోజులుగా ఆ బోరు బావిలో మోటర్ లేక రెండు,మూడు కాలనీకు సరఫరా అయ్యే బోరు మోటర్ ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో ఆర్.అండ్.బి అధికారులను సూచించారు. మాజీ సర్పంచ్ చత్రు నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన బోరు మోటర్ ను 3. హెచ్.పి 25 స్టేజ్ మోటర్ ను తీసుకురావడం జరిగింది. ఆశ్రమ పాఠశాల హాస్టల్ దగ్గర, బస్టాండ్ దగ్గర ఉన్న ట్యాంక్ లో నీళ్లను సరఫరా చేసి నీటి కొలతను నివారించడం కొరకై సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వట్టువర్లపల్లి గ్రామం పై ప్రత్యేక శ్రద్ధతో సుమారుగా ఇప్పటికీ 12 లక్షల రూపాయలతో మంచినీటి కోసం బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. వట్టువర్లపల్లి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## కేసీఆర్‌పై యుద్ధం చేస్తానని కత్తి తీసి.. కాళ్ల దగ్గర పెట్టావ్: ఆర్ఎస్పీపై వంశీకృష్ణ ఫైర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్‌పై అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఫైర్ అయ్యారు. గాంధీభవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఎస్పీలో ఉన్నప్పుడు కేసీఆర్‌పై యుద్ధం చేస్తానని కత్తి తీసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. ఇప్పుడు కత్తి దాచిపెట్టి బీఆర్ఎస్‌లో చేరి ఆత్మగౌరవాన్ని కేసీఆర్ కాళ్ళ దగ్గర పెట్టాడని ఎద్దేవా చేశారు. ఇక, గుండాగిరికి కేరాఫ్ అడ్రస్ అని గూగుల్‌లో కొడితే గువ్వల బాలరాజు అని వస్తుందని సెటైర్ వేశారు. అక్రమ కేసులు పెట్టించడంలో ఆయనకు ఆయనే దిట్ట అని అన్నారు. గతపాలనలో పోలీస్ డిపార్ట్మెంట్‌లో కమాండింగ్ చైన్ తెగిపోయిందని, ఎమ్మెల్యే ఏం చెప్తే సీఐ, ఎస్ఐలు అదే చేశారని అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టిస్తోందన్న తప్పుడు ఆరోపణలు చేస్తోన్న ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్‌కు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన ఫేక్ కేసులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మర్చిపోయి ఉంటాడని.. గతంలో బాలరాజు నిన్నుకూడా బెదిరించాడని గుర్తు చేశారు. నయిమ్‌తో సంబంధాలు ఉన్నది మాకు కాదని.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకేనని అన్నారు. త్వరలోనే గువ్వల బాలరాజు చిట్టా అంతా విప్పుతామని కీలక వ్యాఖ్యలు చేశారు. నయిమ్ డైరీ బయట పెట్టాలని సీఎంని కోరుతానని, దీనిపై అసెంబ్లీలో కూడా మాట్లాడతానని వంశీకృష్ణ స్పష్టం చేశారు. నయిమ్ అక్రమంగా సంపాదించిన ఆస్తులు ఎక్కడ పోయాయి.. వాటి అన్నింటిపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తానన్నారు. నయిమ్ ఆస్తులు.. కేసీఆర్, కేటీఆర్‌కి ఎంత ఎంత వెళ్లాయి అనేది తేలాలని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

### శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న

# బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్/// నల్గొండ జిల్లా //నాగార్జునసాగర్ నియోజకవర్గం// బొర్రాయపాలెం//**

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం.త్రిపురారం మండలం, బొర్రాయపాలెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ టిఎస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మొండి కత్తి అశోక్ మరియు

గ్రామస్తుల ఆహ్వానం మేరకుశ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న.

బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ మరియు వైష్ణవి కన్స్ట్రక్షన్స్ అధినేత బుసిరెడ్డి పాండురంగారెడ్డి

బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయానికి విచ్చేసిన పాండురంగారెడ్డి ని దేవాలయ అర్చకులు వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో కోలాటాలు మధ్య ఘన స్వాగతం పలికారు. తదనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు భాగంగా ఐదవ రోజు వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, దేవస్థానం చైర్మన్ బి.వసంత రవికుమార్,ఎమ్మార్పీస్ టీఎస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మొండి కత్తి అశోక్,మార్తీ భరత్ రెడ్డి, అనుముల



అనంతరెడ్డి, గ్రామస్తులు అంజయ్య శేఖర్ భీష్మ, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,ఇస్రం లింగస్వామి, పోలోజు రమేష్ చారి, అనుముల కోటేష్,బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గద్దం సజ్జన్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మ్యాదరపు అనిల్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు మృతునికి భార్య ఏడు నెలల కూతురు ఉన్నారు విషయం తెలుసుకున్న రాయికల్ కు చెందిన ఇన్నోవేటర్స్ వెల్ఫేర్ సొసైటీ గ్రూప్ సభ్యులు 10,000 రూపాయలు అలాగే కొత్తపేట్ గ్రామానికి చెందిన యునైటెడ్ వారియర్స్ యూత్ గ్రూప్ సభ్యులు 8000 ఆర్థిక సహాయం మృతుని భార్యకు అందజేశారు ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రూప్ సభ్యులు అన్నారు ఈ కార్యక్రమంలో కాశిరెడ్డి మారుతి మహర్షి రాజేష్ అవినాష్ రఘువంశి ఉప సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి ప్రవీణ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

### జూన్ 1న హైదరాబాద్ లో గిద్దెగళం

# -ఏపూరి ఆట ను జయప్రదం చేయండి



/ఏపూరిసోమన్న /గిద్దెరామ్ నర్సయ్య,
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భువనగిరిలో వరంగల్ నుండి హైదరాబాద్ వెళుతున్న ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్రముఖ కవి గాయకులు ఏపూరి సోమన్న,గిద్దె రాంనర్సయ్యలు ప్రత్యేక సమావేశం అయ్యారు.

జులై 7న మాదిగల పీడిత వర్గాల ఆత్మగౌరవ పథాక (మాదిగ దండోరా), మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 వ ఆవిర్భావ వేడుకలు అంబరాన్ని అంటేలా

చాటి జయప్రదం చేయడం కోసం జూన్ 1 వ తేదిన మాదిగ, కవులు,కళాకారుల,రచయితల మేధావుల, సాంస్కృతిక వాదుల గిద్దెగళం - ఏపూరి ఆట ఆత్మగౌరవ వర్క్ షాప్ హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుంది అని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, ప్రో,, కాశీమ్ ముఖ్య అతిథులు గా హాజరు కానున్నారని తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి కవులు, కళాకారులు,మేధావులు, రచయితలు,సాంస్కృతిక వాదులు తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం



ప్రజా గొంతుక న్యూస్, తరిగొప్పుల

వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ పట్ట బద్రుల ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలో అధికారులు ఎన్నికల బాక్సు ఏర్పాటు చేశారు. సోమవారం ఉ దయం 8 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని మండలంలో మొత్తం 558 మంది ఎమ్మెల్సి ఓటు హక్కును కలిగిఉన్నారని విద్యావంతుల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపిద్దాం



**ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మన మహిళా పట్టబద్ధుల ఓటు వేసి**
**మొదటి ప్రాధాన్యత ఇవ్వండి**
**రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి**
**తిరుమలాయపాలెం మే 26**

నల్గొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి అన్నారు ఆదివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న మహిళ పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్తలు సైనికుల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఆమె వెంట మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు ఉన్నారు

# అందరినీ గౌరవించే యువ నాయకుడు ప్రణవ్

- మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు
- ఎమ్మెల్యే కౌశిక్ ప్రేరేపణతోనే పార్టీకి వ్యతిరేకంగా కొందరు వ్యాఖ్యలు
- టీపీసీసీ సభ్యుడు పత్తి కిష్టారెడ్డి విమర్శ

**ప్రజాగొంతుక న్యూస్/ జమ్మికుంట**

కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ పై కొందరు నాయకులు చేసిన ఆరోపణలు నిరాధారామైనవని సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్‌లో నాయకుడు సుంకరి రమేశ్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు పత్తి కిష్టారెడ్డి, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, మహిళా కాంగ్రెస్ నేత పూదరి రేణుక శివకుమార్ గౌడ్ హస్తం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన నాయకులపై అధిష్ఠానం చర్యలు తీసుకున్నట్టు స్పష్టం చేశారు. దురుద్దేశంతో ఇన్ చార్జి ప్రణవ్, ఆయన కుటుంబ సభ్యులపై దుర్భాషలాడారని తెలిపారు.

కార్యకర్తలు అధైర్య పడొద్దు: పూదరి రేణుక శివకుమార్ గౌడ్

మహిళా కాంగ్రెస్ నాయకురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ

ఇటీవల ప్రెస్ మీట్ పెట్టి పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన నాయకులు కార్యకర్తల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ప్రణవ్‌ను అడగడానికి వారి స్థాయి ఎంత? అని ప్రశ్నించారు. ఇష్టానుసారంగా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడే వారు 'తస్మాత్ జాగ్రత్త' అని హెచ్చరించారు. వొడితల ప్రణవ్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ముందుకెళ్తున్నారని తెలిపారు. గతంలో 3 వేల ఓట్లు రాగా, మొన్నటి సాధారణ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తల సమిష్ఠి కృషితో 54 వేల ఓట్లు వచ్చాయని వివరించారు. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో కొందరు లీడర్లు మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో తమకు ప్రణవ్ మర్యాద ఇవ్వలేదని తెలపడం సరికాదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని సూచించారు. ఇప్పటికైతే ఆరుగురే సస్పెండ్ అయ్యారని, ఇంటి దొంగలు ఎవరైనా పార్టీలో ఉంటే సర్దుకోవాలని హితవు పలికారు. కార్యకర్తల మధ్య చిచ్చు పెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు. రేవంత్ రెడ్డి, ప్రణవ్, పొన్నం ప్రభాకర్, సత్యనారాయణల నాయకత్వంలో పార్టీ నియోజకవర్గంలో బలంగా ముందుకు సాగుతుందని చెప్పారు.

అందరినీ గౌరవించే నాయకుడు ప్రణవ్: పొనగంటి మల్లయ్య

సీనియర్ నాయకుడు పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ ఇన్ చార్జి ప్రణవ్ పై

కొందరు చేసిన ఆరోపణలను ఖండించారు. ప్రణవ్ సౌమ్యశీలి అని, అందరితో కలుపుగోలుగా మాట్లాడే నాయకుడని, అందరినీ గౌరవించే యువనేతని చెప్పారు. ఆయన ఎన్నడూ స్వరం పెంచి మాట్లాడలేదని తెలిపారు. కొందరు నేతలు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను కలిసి ఆయన్నూ బదనాం చేస్తున్నారని తెలిపారు. విలువలు లేకుండా ఓ సీనియర్ నాయకుడు పార్టీలో విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎవరి శక్తి ఏంటో వారే గమనించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ లీడర్లు, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పార్టీ బలోపేతానికి సమిష్ఠిగా పని చేయాలన్నారు.

సీనియర్ నాయకుడు దేశిని కోటి మాట్లాడుతూ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రణవ్ కుటుంబ సభ్యులను కించపరిచేలా కొందరు మాట్లాడటం సరికాదన్నారు. అసభ్యకర పదజాలంలో ప్రణవ్ ను దూషించడం ఎంత మాత్రం సరికాదని చెప్పారు. పార్టీ లో తాను ఎన్ఎస్‌యూఐ ప్రెసిడెంట్ గా పని చేశానని, ఆ తర్వాత జెడ్పీటీసీగా పోటి చేసి ఓడిపోయానని, ఇల్లందకుంట దేవస్థాన చైర్మన్ గా పని చేశానని తెలిపారు. నాడు దామోదర్ రెడ్డిని ఎదిరించి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో పని చేసిన సందర్భాన్ని కోటి గుర్తుచేశారు. వార్డు అభివృద్ధి కోసం ఇతర పార్టీలోకి వెళ్లి..తిరిగి సొంతగూటికి



చేరుకున్నట్టు వివరించారు. కొత్తపల్లిలో కొందరు నాయకులు ప్రెస్ మీట్ పెట్టి నాయకుడు ప్రణవ్ ను దూషించడాన్ని ఖండించారు. పార్టీలో అసమ్మతి ఉంటే ఇంటర్నల్ గా ఫిర్యాదు చేయాలని తెలిపారు.

**క్రమశిక్షణా కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి ఆదేశాల మేరకే సస్పెన్షన్: టీపీసీసీ సభ్యుడు పత్తి కిష్టారెడ్డి**

మీడియా సమావేశంలో టీపీసీసీ సభ్యుడు పత్తి కిష్టారెడ్డి మాట్లాడుతూ హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో రాజకీయం అంటే అమ్మకాలు, కొనుగోలు అనే రీతిలో కొందరు తయారు చేశారని చెప్పారు. తమ గ్రామ, వార్డు అభివృద్ధి కోసం కొందరు లీడర్లు పార్టీ మారి మళ్లీ తిరిగి పార్టీలోకి వచ్చినట్టు తెలిపారు. ఇటీవల కాలంలో ప్రజా ఆదరణ కలిగిన నేతలను కొందరని పార్టీలోకి చేర్చుకున్నట్టు చెప్పారు. అయితే, అందులో కొందరు తామే పార్టీని నడుపుతున్నట్టు మాట్లాడుతున్నారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రోద్భలంతో కొందరు కరపత్రాలు, లేఖలు విడుదల చేసి, సమావేశాలు పెట్టి పార్టీ వ్యతరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపించారు. పథకం ప్రకారం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కొందరిని కాంగ్రెస్ ముసుగులో వ్యతిరేక వ్యాఖ్యలు చేయిస్తున్నారని విమర్శించారు. అలా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నూ బదనాం చేస్తున్నారని వివరించారు.ఇంకా 'స్థానిక' ఎన్నికలు, నామినేటెడ్ పదవులు పూర్తి కాలేదని, అప్పుడే కొందరు తమకు నష్టం జరిగింది? అని ఎలా చెప్తారని ప్రశ్నించారు. తమకు జరిగిన నష్టం ఏంటో తెలపాలన్నారు. పక్క పార్టీల నుంచి వచ్చే బహుమతుల కోసం కొందరు బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తెర తీశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రేరేపణతో కోవర్టులుగా మారి కొందరు లీడర్లు

పార్టీకి, ఇన్ చార్జి ప్రణవ్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని స్పష్టం చేశారు.

పార్టీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి ఆదేశాల మేరకే కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆరుగురు లీడర్ల సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారని వెల్లడించారు. సమస్యలుంటే నాయకత్వం దగ్గర చర్చించాలని సూచించారు. బహిష్కరణకు గురైన నాయకులతో ఎలాంటి సంప్రదింపులు ఉండబోవని స్పష్టం చేశారు. కమిటీల విషయమై మాట్లాడుతూ ఒకే మండలం, గ్రామం, పట్టణం ఇలా అన్ని కమిటీలకు ఇద్దరేసి అధ్యక్షులు ఎందుకు? అనే విషయమై ఇన్ చార్జి ప్రణవ్ డీసీసీ అధ్యక్షుడు, టీపీసీసీతో చర్చించి కమిటీలను రద్దు చేసినట్టు కిష్టారెడ్డి వివరించారు. త్వరలో కమిటీలు ఉంటాయని పేర్కొన్నారు. హస్తం పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా 'జై కాంగ్రెస్, జై ప్రణవ్' అంటూ నినాదాలు చేశాయి. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రే బెల్ట్ కు మద్యం..!

- బెల్ట్ కు ఫుల్.. వైన్స్ కు నిల్
- కిరాణా దుకాణాల్లో జోరుగా అమ్మకాలు
- బెల్ట్ కోసం ప్రత్యేక కౌంటర్ తో విక్రయం
- చిన్న గొడవకు డిపాజిట్ దాకా పంచాయతీ
- ఎన్నికల కోడ్ బేఖాతర్- జాడ లేని తనిఖీలు
- మాముళ్ల మత్తులో చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ




పెద్దవంగర:ప్రజాగొంతుక న్యూస్/

పెద్దవంగర మండలంలో బెల్టుషాపుల నిర్వహణ జోరుగా కొనసాగుతుంది. అర్ధరాత్రి ఐనా మద్యం అమ్మకాలు మాత్రం ఆగడం లేదు. నడిరోడ్డు పైనే బెల్ట్ షాప్ లు దర్శనం ఇస్తున్నాయి. మండలంలో అనుమతి పొందిన ఏకైక వైన్స్ దుకాణం నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిళ్లు, బీర్లు బెల్టు షాపులకు రాత్రికి రాత్రే తరలిస్తున్నట్టు సమాచారం. సంబంధిత ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లోనే బెల్టు షాపుల నిర్వహణ జరుగుతుందని విమర్శలు సర్వత్రా గట్టిగానే వినిపిస్తున్నాయి. వైన్స్ కు నిల్, బెల్ట్ కు ఫుల్ మద్యం అందుబాటులో ఉండడంతో ఎక్కడ పడితే అక్కడ తాగినోళ్లకు తాగినంత.. అన్నట్టుగా తయారైంది మండలంలో బెల్ట్ షాపుల పరిస్థితి.

కిరాణా దుకాణాల్లో జోరుగా..

మండల పరిధిలోని గ్రామాలు, తండాల్లోని పలు కిరాణా దుకాణాల్లో పోలీసుల అండతో బెల్టుషాపులు నడుస్తున్నట్లు సమాచారం. ఏ సందులో చూసినా బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వైన్స్ షాపు ల నుంచి మద్యాన్ని నేరుగా ఆటోలు, ప్రత్యేక వాహనాల్లో తరలిస్తూ వ్యాపారం చేస్తున్నారు. పదుల సంఖ్యలో ఊరూరా, కాలనీల్లో బెల్టు దుకాణాలు మండలంలో మొత్తం సుమారు 80 లోపు ఉన్నాయి. దీంతో మండలంలో బెల్ట్ వ్యాపారుల హవా జోరుగా సాగుతుంది. లైసెన్స్ ఉన్న వైన్స్ షాపు లో లభించని కేఎఫ్ లైట్ బీర్లు, చీప్ లిక్కర్ మొదలుకొని టాప్ బ్రాండ్ల మద్యం సైతం బెల్ట్ షాపు లో తెల్లవారుజామున 5 గంటల నుండి అర్ధరాత్రి వరకు విక్రయిస్తున్నారు.

చిన్న గొడవకు డిపాజిట్ దాకా పంచాయతీ..

గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో దాదాపు అన్ని రకాల మద్యం ఫుల్ గా అందుబాటులో ఉంది. దీంతో రోజు కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్టు షాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా నిత్యం కాలనీల్లో మద్యం మత్తులో సంబంధం లేని విషయాలకు గొడవలకు దిగుతున్నారు. ఈ గొడవ పరిష్కారానికి తెల్లారి ఉదయం పెద్ద మనుషులను ఆశ్రయిస్తూ, డిపాజిట్ పెట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. మండలంలో ఒక్కటే వైన్స్ షాపు ఉండడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. బెల్ట్ షాపులకు విక్రయాల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం కొసమెరుపు. అంతే కాదు స్టిక్కర్ పేరుతో మద్యం బాటిల్ పై ఎమ్మార్పీ రేటు కంటే రూ.20 నుంచి 50 వరకు అదనంగా బెల్ట్ షాపులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బెల్ట్ షాప్ నిర్వాహకులు వారు కొనుగోలు చేసిన ధరల కన్నా ఎక్కువ మొత్తాన్ని వసూలు చేస్తూ, మందు బాబుల నడ్డి విరుస్తున్నారు. దీనికి తోడు పలు గ్రామాల్లో మద్యం కల్తీ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రజారోగ్యానికి చిల్లు పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కళ్ళ ముందు, అధికారుల ముందు దర్జాగా బెల్ట్ షాప్ లు నిర్వహిస్తున్న అబ్కారీ శాఖ అధికారులలో చిన్నపాటి చలనం కూడా లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

మాముళ్ల మత్తులో చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ..

మండలంలో ఈ దందా సంగతి తెలిసినా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని తెలుస్తోంది. ఎలక్షన్ కోడ్ అమలు లో ఉన్న కూడా బెల్ట్ షాపులపై తనిఖీలు చేపట్టలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా కొందరు సిబ్బందికి ప్రత్యేకంగా వారం, నెలకు చొప్పున ముడుపులు అందుతుండడంతో ఏదైన ఫిర్యాదు రాగానే బెల్టు నిర్వాహకులకు సమాచారం అందించి, తనిఖీల విషయాలను చేరవేస్తున్నారని సమాచారం. దీంతో అప్రమత్తం చేస్తూ, బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి తనిఖీల్లో ఏమి దొరకకుండా పరస్పర సహాకారం అందిస్తున్నారనే వాదనలు సైతం వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి 'బెల్ట్ షాపు ల నియంత్రణ' కు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# భక్తజనంతో పోటెత్తిన రాజన్న ఆలయం – రూ. 40 లక్షల ఆదాయం




వేములవాడ, :సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆదివారం సెలవు దినం కావడంతో మహారాష్ట్ర, కర్ణాటక ,ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్గడ్ రాష్ట్రాలతో పాటు తెలంగాణలోని 33 జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రాజన్న క్షేత్రానికి తరలివచ్చారు.

తెల్లవారుజామున పవిత్ర స్నానం ఆచరించి స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ లో బారులు తీరారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు సుమారు నాలుగు గంటల పాటు క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని 50 వేల మంది భక్తులు దర్శించుకోగా ఆలయానికి 40 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఎండ వేడిమి అధికంగా ఉండడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిల్లు ఏర్పాటు, తాగునీటి పంపిణీ తదితర కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆలయ ఇన్చార్జి ఈవో రామకృష్ణ తెలిపారు.

# ఈదురుగాలులతో వర్ష బీభత్సం:8 మంది మృతి



తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. భారీ వర్షాల వల్ల ఏడుగురు మృతి చెందారు. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండల కేంద్రంలోని ఇంద్రకల్ సమీపంలో కోళ్ల ఫారం షెడ్డు గోడ కూలి నలుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు కూలీలు, యజమాని మల్లేష్, ఓ చిన్నారి ఉన్నట్లు తెలుస్తోంది. మరో ఇద్దరికి గాయాలయ్యాయి.

ఇదే జిల్లాలోని తెలకపల్లి మండల కేంద్రంలో పిడుగు పడి లక్ష్మణ్ (13) అనే బాలుడు మృతి చెందాడు. బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామంలో పిడుగు పడి గోపాల్ రెడ్డి (45) ప్రాణాలు కోల్పోయాడు.

భారీ వృక్షం విరిగి..

%గాలివానకు చెట్టు విరిగిపడి ఇద్దరు యువకులు మృతిచెందిన ఘటన మేడ్చల్ జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని కీసర మండలం తిమ్మాయిపల్లిలో పెద్ద ఎత్తున గాలివాన వచ్చింది. ఆ గాలివానకు చెట్టు విరిగి బైక్ పై వెళ్తున్న వారిపై పడడంతో వారు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులు రాంరెడ్డి, ధనుంజయ్ లు గా గుర్తించారు.

ఈదురుగాలులు.. ఉరుములు, మెరుపులు..

రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లోని పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ లోనూ పలుచోట్ల ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. కీసర, ఘట్‌కేసర్ ప్రాంతాల పరిధిలో భారీ గాలుల నడుమ ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అటు సిటీ శివారు ప్రాంతమైన అబ్దుల్లాపూర్‌మెట్‌లోనూ ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి.

## మానవత్వం చాటుకున్న రామాజిపేట యువత

**అనాధ శవానికి ఆర్థిక చేయూత**

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం లోని రామాజీపేట గ్రామానికి చెందిన మంద భాజమ్మ అనే వృద్ధురాలు శనివారం చనిపోగా ఆమెకు ముందు వెనక ఎవరు లేనందున అంత్య క్రియలు నిర్వహనకు గ్రామానికి చెందిన దుగ్యాల లక్ష్మీ పతి రావు, కోల శ్రీనివాస్, దుగ్యల రామాపతి రావు,బెక్కం మౌళి, బెక్కం రాజేష్ ఎల్లెంకి గంగాస్వామి,సుద్దాల రమేష్, కండ్లపెల్లి అశోక్, వట్టిమల్ల శ్రీనివాస్(ఎన్.ఆర్.ఐ),మర్రి తిరుపతి, బొమ్మకంటి అనిల్,కోల అరవింద్,బట్టు రవీందర్, రాజారం,ఏనుగంటి రాములు వట్టిమల్ల శ్రీనివాస్ లు ఆర్థిక సహాయం చేసి అంత్య క్రియల నిర్వహణ కు కృషి చేశారు, మానవత్వం తో ముందుకు వచ్చి అనాధ శవానికి అండగా నిలిచిన వీరిని గ్రామ ప్రజలు అభినందించారు.

## మండలంలో బోనాల సందడి





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మరియు కుమ్మరిపల్లి గ్రామంలో ప్రజలు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు పోతురాజుల విన్యాసాలతో ఆదివారం గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకున్నారు

## అమ్మాయిల జంట బలవన్మరణ ఘటన పై త్వరగా పూర్తి విచారణ చేపట్టి నిజాలు వెలికి తీయాలి.



**/కలెక్టర్ కు మెమోరాండం అందజేసిన దండోరా**

**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో యస్సి బాలికల వసతి గృహంలో భవ్య,వైష్ణవి విద్యార్థినుల జంట ఆత్మ హత్యలో అనుమానస్పదంగా ఉన్న విషయాలు హాస్టల్ లో జరుగుతున్న విషయాలు పూర్తిగా విచారణ చేపట్టాలని కారకులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలనే డిమాండ్ తో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు దండోరా ఆధ్వర్యంలో మెమోరాండం అందజేయడం జరిగింది.జిల్లా కేంద్రం లో నడిబొడ్డున ఉన్న వసతి గృహాల్లోనే రక్షణ లేకుండా ఉండటం ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం అత్యంత భాధాకరమైన విషయం అనిఇది బలవన్మరణమా లేక హత్యనా అందుకు ఎటువంటి పరిస్థితులు దారి తీసాయో అధికారులు సిట్టింగ్ జడ్జ్ ద్వారా విచారణ జరిపాలని వసతి గృహాలో బలమైన రక్షణ చర్యలు చేపట్టాలని మృతుల కుటుంబాలకి 50 లక్షల ఎక్స్ గ్రేషియో, కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అవకాశం కల్పించాలని కోరడం జరిగింది.విచారణలో తాత్సరం చేస్తే దండోరా బలమైన ఉద్యమాన్ని నిర్మించి భాధితుల పక్షానా ఉద్యమిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలోయం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ,ఏమార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,యం యస్ పీ జిల్లా ఉపాధ్యక్షుడు కోళ్ల జహంగీర్ మాదిగ,జిల్లా కార్యదర్శి కుశంగుల కుమార్,మాజీ ఎం పి టి సి మండల బాలస్వామి మాదిగ, దుబ్బ లింగం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పిడుపాటుకి ఎద్దు మృతి



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్///

నల్లగొండ జిల్లా/// నాగార్జున సాగర్ ///నియోజక వర్గం // హాలియా//

నల్గొండ జిల్లా.అనుముల మండలం

హాలియాలోని ఆంజనేయ రైస్ మిల్ సమీపంలో పిడుగుపాటుకు ఎద్దు మృతి.

బొడ్డుపల్లి లింగయ్య గత 20 సంవత్సరాలు నుంచి గంగిరెద్దులు ఆడిస్తూ జీవనం కొనసాగించేవాడు అకస్మాత్తుగా వచ్చిన పిడుగుపాటుకు 80 వేల రూపాయల విలువ చేసే గంగిరెద్దు మరణించడంతో లబోదిపోమంటున్న లింగయ్య.

తక్షణమే ప్రభుత్వం తనని ఆదుకోవాలని విజ్ఞప్తి..చేశాడు

### బొగ్గు ల వాగుపై ఐ లెవల్ వంతెన తక్షణమే నిర్మాణం చేయాలి:

# సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవి గౌడ్

**లోలెవల్ వంతెన పై కొట్టుకు పోయిన బిళ్ళలు పట్టించుకోని అధికారులు.**

**ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.**

ములుగు మే 26 : ములుగు మండలంలోని ,సర్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల బొగ్గుల వాగుపై గతం లో లోలెవల్ బ్రిడ్జి పై, రోడ్డుకు వేసిన బిళ్ళలు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కొట్టుకు పోయి ప్రజలు నడువలేక, ఇబ్బంది పడుతున్నారని సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు 26 న, సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం బొగ్గుల వాగును సంద ర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గుండెబోయిన రవిగౌడ్ ,గుండమీది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్వాపూర్ జిపి పరిధిలో ని జెగ్గన్నగూడెం గ్రామ ప్రజలు, గొత్తి కోయలు అలాగే కొత్తగూడెం మండలం, ఓటాయి రాంపూర్ గిరిజనులు ఈ దారి గుండా రోజు ప్రయాణం చేస్తారని, అయితే లోలెవల్ బ్రిడ్జి పై ఉన్నా బిళ్ళలు, ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకొని పోవడం జరిగిందని అన్నారు. దింతో ఈ వంతెన గుండా పోయే గిరిజన ప్రజలు. వాహన దారులు చాలా ఇబ్బంది పడుతున్నారని. అలాగే అంకన్నగూడెం రోజు రెండు ట్రిప్పులు పోయే బస్సులు కూడా పోవడం లేదని, గుండెబోయిన రవిగౌడ్, గుండమీది వెంకటేశ్వర్లు అన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి లోలెవల్ వంతెన పై ఇంతకుముందు ఉన్నా విదంగా బిళ్ళలు వేయించాలని అన్నారు. అలాగే తక్షణమే ఈ వాగుపై ఐలెవల్ వంతెన నిర్మానా నికి నిధులు మంజూరు చేసి ప్రజల బాధలు తీర్చాలని శిసు సంక్షేమ , పంచాయతీ రాజ్ నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు సీతక్కను కోరడం జరుగుతుందని అన్నారు.. ప్రతి సంవత్సరం జులై నుండి నవంబర్ వరకు ఈ బొగ్గుల వాగుపై ఐలెవల్ బిర్జి లేక లోలెవల్ వంతెన వల్ల ఐదు నెలల పాటు వాగు దాటలేక గర్భిణీ స్రి లు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గతపది సంవత్సరాలక్రితం జెగ్గన్నగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు అక్క చెల్లెలు బొగ్గుల



వాగు దాటుతుండగా అందులో పడి మృతి చెందడం జరిగిందని ,గుట్టమీదముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు అన్నారు.కావున తక్షణమే మంత్రి సీతక్క గారు స్పందించి బొగ్గుల వాగుపై ఐలెవల్ వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి వంతెన నిర్మాణం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో లక్ష్మన్, ల్యాదల్ల రవి, జాడి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ - ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ విధులను, సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వ హించాలి :: ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

**ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తి.**

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మే 26: వరంగల్ - ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టు దిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధి కారిని ఇలా త్రిపాఠి అధికారు లను సూచించారు.

ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరంగల్ ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ (%ణ=జ%) సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారిని , కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు డి.ఆర్.సి సెంటర్లో ఎన్నికల విధులు నిర్వహించ డానికి వచ్చిన ఏపీవో , పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, సెక్టోరల్ జోనల్ అధికారులు పోలింగ్ లో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

కలెక్టరేట్ లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సెంటర్లో 5 కౌంటర్లను ఏర్పాటు చేసి 17 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి 7 రూట్స్ ద్వారా 12 లోకేషన్ లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రిని తరలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలలో జిల్లాలో 20 మంది పీవోలు , 20 మంది ఏపీవోలు, 40 మంది ఓపివోలు, 20 మంది మైక్రో అబ్జర్వర్లు , ఏడు రూట్లకు గాను తాహసిల్దార్, ఎంపీడీవో స్థాయి అధికారులను ఏడు సెక్టార్ జోనల్ అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశామని, మెటీరియల్ పరిశీలించుకున్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లినట్లు తెలిపారు.

52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని పేపర్ బ్యాలెట్ ఓటింగ్ విధానం అర్థమయ్యే రీతిలో ఓటర్లకు తెలియపర చాలని పేర్కొన్నారు. ఒకరికి ఇచ్చిన ప్రాధాన్యత ఓటు నంబర్ తిరిగి అదే నంబర్ మళ్ళీ ఇంకొకరికి ఇవ్వకూడ దని, అలా ఇస్తే ఆ ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు.

ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు ద్వారా ఓటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయనున్నట్లు ఆమె తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్లు అందుబా టులో ఉంచామని అన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణిలు క్యూలైన్లో వేచి యుండకుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించా లని అన్నారు. పోలింగ్ ప్రక్రియ. ముగిసిన తదుపరి మెటీరి యల్ కలెక్టరేట్ కార్యాల యంలో



ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో చెక్ లిస్ట్ ప్రకారం అందచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఫారం 16, పిఓ డైరీ పక్కా గా వ్రాయాలని తెలిపారు. ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం నమోదుపై సెక్టోరియల్ అధికారులు నివేదిక ఇవ్వాలని, పోలింగ్ ముగిసిన తదుపరి పురుషులు, మహిళా ఓటర్లు పై నివేదిక ఇవ్వాలని పిఓలను ఆదేశించారు.

27 తేదీన ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని రాత్రికి పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఉదయం 7 గంటలకు ఏజంట్లు సమ క్షంలో బ్యాలెట్ బాక్స్ పరిశీలించాలని, తదుపరి సీల్ వేసి పోలింగ్ ప్రారంభించాలని ఆమె స్పష్టం చేశారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్దతిలో జరుగుతుందని, బహిర్గతం చేయడం నిషేదమని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మారణా యుధాలు, నీళ్ల బాటిల్స్ నిషేదమని తెలిపారు. ఓటు హక్కు వినియోగంలో బాలేట్ ఫోటోలు తీయడం నేరమని కలెక్టర్ తెలిపారు. ఓటర్లు పిఓ ఇచ్చిన వాయిలెట్ కలర్ పెన్ తో మాత్రమే నంబర్లు వేయా లని ఆమె సూచించారు.

27 తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. జిల్లాలోని పట్టబద్రుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, కలెక్టరేట్ తాహసిల్దార్ శివకుమార్, ములుగు తహ సిల్దార్ విజయభాస్కర్, అప్పని జయదేవ్, సెక్టోరల్ జోనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

**కీ!!శే!! చిన్న చిన్నోళ్ల జంగమ్మ జ్ఞాపకార్థంగా..**

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బిపిఎల్ 7 టోర్నమెంట్స్..**

**ముగిసిన క్రికెట్ టోర్నమెంట్**

**టోర్నమెంట్ లో విజేతగా బూర్గుల టీమ్.**

**క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**విజేతలకు మొదటి మరియు రెండవ బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్/ ప్రజా గొంతుక ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో మే 1న ఉమ్మడి మహబూబు నగర్ జిల్లా బిపిఎల్ 7 టోర్నమెంట్స్ నిర్వహించడం జరిగింది. గత 26 రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.టోర్నమెంట్స్ లో బూర్గుల క్రికెట్ టీం విజేతగా నిలువగా విజేతలకు బహుమతులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందించారు.టోర్నమెంట్ నిర్వాహకులు క్రికెట్ లోమొత్తం 54 పాల్గొనగ టోర్నమెంట్లు అన్ని రౌండ్లలో జట్లు ఉత్తమమైన ప్రదర్శన చూపి ఫైనల్ కు చేరుకున బూర్గుల తిరుమలగిరి టీంలు ఫైనల్ కీ చేరుకున్నాయి. ఫైనల్ తలపడిన ఇరుజట్లు బూర్గుల, తిరుమలగిరి ఉత్తమమైన ప్రదర్శన చూపడంతో మొదటి బహుమతి 80,000/- బూర్గుల టీం,




రెండవ బహుమతి తిరుమలగిరి 40,000/-విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్బంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ క్రీడాకారులు ఎంతగానో ప్రోత్సహించి టోర్నమెంట్ నిర్వహించిన్న మాజీ సర్పంచ్ చిన్నచిన్నోళ్ల అరుణ శివకుమార్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు.క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహ భావం పెంపొందుతుందని, అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్పూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరామిరెడ్డి మండల అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ రాయికల్ శ్రీనివాస్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్సింలు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక ప్రతినిధి/లింఘాల గణపురం:

మండలంలోని నవాబుపేట గ్రామంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకోవడం జరిగింది.విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రోజంతా సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి,ప్రకాశం,రామచందర్,విజయ్,విద్యార్థులు చిటుకుల అశోక్,గైనీ సంపత్,బాల్య సతీష్,పిల్లి భరత్,శ్రీను,నరేష్,సంధ్య,గౌతమి రాధిక పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

